సూర్య www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 10 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 49
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ ద్వాదశి తె.5.16, చిత్త ఉ 9.14 వర్జ్యం. మ.3.10 నుంచి 4.52 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.6.17 నుంచి 7.54 వరకు



# మూడు గ్యారంటీలకు శ్రీకారం

- ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్
- వంద రోజుల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు.





3లో

## తుమ్మితే ఊడిపోయే ముక్కులా ప్రభుత్వం

- అందుకే మజ్లిస్ పార్టీని మచ్చిక చేసుకుంటున్నారని ఆరోపణ
- ఒవైసీకి ప్రొటెం స్పీకర్ పదవి ఇవ్వడం వెనకున్న ఉద్దేశం ఇదేనని విమర్శ
- శాసన సభ సంప్రదాయాన్ని కాలరాసిందంటూ ప్రభుత్వంపై మండిపాటు



3లో

## ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా కొత్తవలస

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధానమంత్రి సంకల్పం
- ప్రజలందరి సహకారంతో దీనిని సాధించాలన్నది నరేంద్రమోడి లక్ష్యం
- ప్రజావసరాలు తీర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పథకాల అమలు
- వేపాడ మండలం వీలుపర్తిలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మోడీ ధాటికి ఎవరూ నిలవలేరు

- విపక్షాలపై భాజపా వీడియో బౌన్సర్
- ఇటీవల మూడు రాష్ట్రాల్లో భాజపా విజయం
- మోడీ హవా తగ్గలేదంటున్న కమలనాథులు



6లో

ఇటీవల వెల్లడైన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడుచోట్ల భాజపా( విజయం సాధించి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉంది. గతంలో కాంగ్రెస్ గెలుపొందిన ఈ రాష్ట్రాలను హస్తగతం చేసుకోవడంతో ప్రధాని మోదీ( నాయకత్వంపై కమలం పార్టీ ప్రశంసలు కురిపిస్తోంది.

## స్నేహ హస్తం మజ్లిస్ నేస్తం



3లో

- రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు
- పోచారం, హరీష్ రావులను కాదని అక్బరుద్దీన్‌కు అవకాశంపై విమర్శలు
- పాత మిత్రులు దగ్గరవుతున్నట్టేనా!
- బొటాబొటి మెజారిటీ నేపథ్యం
- పునరాలోచనలో పడ్డ కాంగ్రెస్

## గాజాపై ఐరాస భద్రతా మండలి తీర్మానం

- కాల్పుల విరమణ తక్షణం జరగాలన్న డిమాండ్
- ఓటింగ్‌లో పాల్గొన్న 13 దేశాలు
- ఓటింగ్‌కు దూరం జరిగిన బ్రిటన్
- వీటో పవర్ వాడి అడ్డుకున్న అగ్రరాజ్యం అమెరికా

ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజా )లో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐరాస భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది.



## అంతా ఇంతే!



కర్నాటక తెలంగాణలో మన పప్పులు ఉడకలేదు సార్

## మత్స్యకారులను ఆదుకుంటాం

- మత్స్యకారులు చనిపోతే 30 రోజుల్లోనే ఆ కుటుంబానికి పరిహారం అందిస్తాం
- ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు ఇవ్వట్లేదు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



2లో

కాకినాడ జిల్లాలోని తుని నియోజకవక్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. మిగ్‌జాం తుపాను కారణంగా యువగళం పాదయాత్రకు విరామం ప్రకటించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం పాదయాత్రను తిరిగి ప్రారంభించారు. కాకినాడ జిల్లా శీలంవారిపాకలు జంక్షన్ నుంచి 217వ రోజు పాదయాత్ర ప్రారంభం అయింది. అక్కడి నుంచి పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది.

## నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం



6లో

- కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆసుపత్రి వైద్యుల హెల్త్ బులిటెన్
- వైద్యుల పర్యవేక్షణలో వాకర్‌తో నడుస్తున్నట్లు వెల్లడి
- కేసీఆర్ బెడ్ మీద నుంచి లేచి తిరుగుతున్నాడన్న వైద్యులు

## తుపాను బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

- రైతుల బాధలు పట్టించుకోని సీఎంను దేవుడు కూడా క్షమించడు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- కాలనీ వాసులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసిన చంద్రబాబు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం జమ్ములపాలెం ఎస్టీ కాలనీలో ఆయన పర్యటించారు. తుపాను వల్ల సర్వం కోల్పోయామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేక నాలుగు రోజులు చీకట్లోనే గడిపామని కాలనీ వాసులు తమ బాధను చంద్రబాబు దృాఎష్టికి తీసుకెళ్లారు.



2లో

## ఏ ఒక్కరైతు నష్టపోకుండా నష్టం అంచనాలు తయారు చేయండి



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : నియోజక వర్గంలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టం అంచనాలు తయారు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. తణుకు మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో అధికారులతో తుఫాన్ నష్టం వివరాల పై సమీక్షా సమావేశాన్ని మంత్రి కారుమూరి నిర్వహించారు. గ్రామాలలో పంట కోత ప్రయోగాలు పూర్తయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వస్తుందని మంత్రి తెలిపారు. ఏ ఏ గ్రామాలలో ఇంకా వరికోతలు పూర్తి కాని పంట ఉంటే వారికీ భీమా వర్తిచేలా చూడాలని అధికారులకు చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ హెక్టారుకు 17 వేలు, ఇన్సూరెన్స్ కూడా రాజీ లేకుండా చేయిస్తామని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో నారుమల్లు దెబ్బతిన్నాయని 80% రాయితీతో విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పారు. సగం పంట కోత ప్రయోగాలు పూర్తి ఐతే మిగిలిన ప్రయోగాల ద్వారా రైతుకు మేలుచేయాలని కోరారు. అధికారులు మాత్రం రైతుల పట్ల ఉదారంగా వ్యవహారించాలని మంత్రి తెలిపారు . ధాన్యం రవాణా విషయంలో రైతుకు దగ్గరలోని మిల్లర్లకు తరలించేలా చూడాలని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ అధికారులను హెచ్చరించారు. తేమ శాతం విషయంలో మిల్లర్లకు రైతులకు మధ్య తేడా వస్తే థర్డ్ పార్టీ ద్వారా తేమశాతం అంచనా వేయించి రైతులకు న్యాయం చెయాలన్నారు. యనమదుర్రు డ్రైన్ లో పేరుకు పోయిన కిక్కస కాడను యుద్ధ ప్రాతిపదికపై తొలగించాలని డ్రైనేజీ అధికారులను ఆదేశించారు.

# తుపాను బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

**● రైతుల బాధలు పట్టించుకోని సీఎంను దేవుడు కూడా క్షమించడు ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ● కాలనీ వాసులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసిన చంద్రబాబు**



బాపట్ల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం జమ్ములపాలెం ఎస్టీ కాలనీలో ఆయన పర్యటించారు. తుపాను వల్ల సర్వం కోల్పోయామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేక నాలుగు రోజులు చీకట్లోనే గడిపామని కాలనీ వాసులు తమ బాధను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో రహదారి లేక రోజులు తరబడి బురదలోనే గడిపామని స్థానికులు వాపోయారు. ఆదుకునేందుకు ప్రభుత్వం నుంచి ఎవరూ రాలేదని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు చంద్రబాబు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేశారు. బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్టీ కాలనీలో ఎక్కడ చూసినా వరద నీరే. నాలుగు రోజులు మీరంతా నీళ్లలోనే ఉన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఇంత దారుణ పరిస్థితులు ఉండటం దుర్మార్గం. టీడీపీ తరవున ఒక్కో ఇంటికి రూ. 5వేల సాయం అందిస్తున్నాం. ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి రూ. 25వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలి. గత ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేశారనే కాలనీ వాసులపై కక్షగట్టారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



రైతుల బాధలు పట్టించుకోని సీఎంను దేవుడు కూడా క్షమించడు : రైతులను మోసం చేయడం చాలా సులువని సీఎం జగన్ అనుకుంటున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో తుపాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు చేయలేని వ్యక్తి మూడు రాజధానులు కడతారట! అని ఎద్దేవా చేశారు. విత్తనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం అవసరమా? అని రైతులను ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ముద్దులు పెట్టడం.. ఆ తర్వాత పిడిగుద్దులు గుద్దడంలో, నేరాలు చేయడంలో జగన్ దిట్ట అని విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తుపానులు రాకముందే పంట చేతికి వచ్చేలా జాగ్రత్తలు తీసుకున్నాం. పట్టిసీమ ద్వారా రైతులకు సాగునీరు ఇచ్చిన ప్రభుత్వం మాది. నేను కట్టాను కనుకే పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వలేదు. ఎక్కడ చూసినా రోడ్లు బాగాలేవు..మురికి కాల్వలు గాలికి వదిలేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఎవరి జీనవ ప్రమాణాలైనా పెరిగాయా? వైసీపీ నేతలకు ఇసుకపై ఉన్న ప్రేమ రైతులపై లేదు. దేశంలోనే ఎక్కువ అప్పులున్న రైతులు ఏపీలో ఉన్నారు. రైతు బాధలను పట్టించుకోని సీఎంను దేవుడు కూడా క్షమించడు. మిగ్‌జాం తుపానుపై రైతులను ఏమాత్రం అప్రమత్తం చేయలేదు. కనీసం గోనె సంచులు ఇచ్చినా ధాన్యం ఇంటికి తెచ్చుకునేవారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా. వచ్చేది టీడీపీ -జనసేన ప్రభుత్వమే..రైతు రాజ్యం తెస్తామని పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ అసమర్థతను టీడీపీకి అంటగడతారా?



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ రెడ్డి పత్రిక సాక్షివన్నీ అబద్ధవు, తప్పుడు రాతలే అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అసమర్థతను టీడీపీకిఅంటగడతారా అని ప్రశ్నించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడానికి టీడీపీ ప్రభుత్వమే కారణమనడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను జగన్ రెడ్డి గాలికొదిలేశారని విమర్శించారు. జగన్ రెడ్డి సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృాఎథాగా పోతందోన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎంసీ – క్యూసెక్కుకి తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## రేవంత్‌ను చూసైనా జగన్ సిగ్గుపడాలి



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృాఎష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చూసైనా ఏపీ సీఎం జగన్ సిగ్గుపడాలన్నారు. రేవంత్ సీఎం కాగానే ప్రగతి భవన్ ముందు బారికేడ్లు తొలగించి ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే రూ.9 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదిక కూల్చేశారని మండిపడ్డారు. జగన్ నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రంలో విధ్వంసక పాలన చేస్తున్నారన్నారు. జగన్ పర్యటనలన్నీ పోలీసుల మోహరింపుల మధ్య, పరదాలు, ముళ్లకంచెల మాటున సాగుతున్నాయన్నారు. గత నాలుగున్నర ఏళ్లలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు కలిసేందుకు జగన్ అనుమతించలేదని విమర్శించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఇప్పటికీ కూడా గత ముఖ్యమంత్రి జయలలిత పేరుతోనే పలు కార్యక్రమాలు కొనసాగించడం గమనార్హమన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిలో మార్పు తెచ్చుకుని, ప్రజారంజకంగా పాలన చేయాలని రామకృాఎష్ణ హితవుపలికారు.

# మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**● మత్స్యకారులు చనిపోతే 30 రోజుల్లోనే ఆ కుటుంబానికి పరిహారం అందిస్తాం ● ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు ఇవ్వట్లేదు ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ● కాకినాడ జిల్లాలోని తుని నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర**



కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాకినాడ జిల్లాలోని తుని నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. మిగ్‌జాం తుపాను కారణంగా యువగళం పాదయాత్రకు విరామం ప్రకటించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం పాదయాత్రను తిరిగి ప్రారంభించారు. కాకినాడ జిల్లా శీలంవారిపాకలు జంక్షన్ నుంచి 217వ రోజు పాదయాత్ర ప్రారంభం అయింది. అక్కడి నుంచి పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పెరుమాళ్ళపురంలో మత్స్యకారులతో లోకేశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేశ్ దృాఎష్టికి తీసుకొచ్చారు. లోకేశ్ మాట్లాడుతూ వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేని సీఎం జగన్ రైతుల కష్టాలు ఎలా తీరుస్తారు? టీడీపీ -జనసేన ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. మత్స్యకారులు చనిపోతే 30 రోజుల్లోనే ఆ కుటుంబానికి పరిహారం అందిస్తాం. కరెంటు ఛార్జీలు తగ్గించి పేద కుటుంబాలకు అండగా ఉంటాం. మేం వచ్చాక కాలుష్యం లేని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తాం. తీర ప్రాంతాల్లో సముద్రంలో కలిసే నీటిని శుద్ధి చేస్తామని లోకేశ్ తెలిపారు.

ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు ఇవ్వట్లేదు : సీఎం జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణనీ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు విరిగిపోయిందని లోకేశ్ ఆరోపించారు. గతేడాది గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో గేటు కొట్టుకుపోయిందన్న లోకేశ్ నీరు వృాఎథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

గుండ్లకమ్మలో కొట్టుకుపోయిన మరో గేటు : ప్రాజెక్టుల నిర్వహణను జగన్ గాలికొదిలేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. జగన్ సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృాఎథాగా పోతోందని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా అంటూ మండిపడ్డారు. టీఎంసీ – క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్న హెచ్చరించారు. మరోవైపు, గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద విరిగిన రెండో గేటును టీడీపీ ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి, స్వామి, టీడీపీ ఇన్‌ఛార్జి విజయకుమార్ తదితరులు పరిశీలించారు.



## కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో రైళ్లను పునరుద్ధరించాలి



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : కరోనా సమయంలో లాక్ డౌన్ దృాఎష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ ను విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృాఎష్టికి తీసుకెళ్లారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ లో రెగ్యులర్‌గా నిలువుదల చేయవలసిన రైళ్లను నిలువుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలువుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృాఎష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృాఎష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హోంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలవురం మొత్తం మూడు నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్ డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే వునరుద్ధరించారని.. మరో 9 రైళ్లను వునరుద్ధరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. తిరుమల ఎక్స్ ప్రెస్ (17488, 17487), సర్కార్ ఎక్స్ ప్రెస్ (17644, 17643), బొకారో ఎక్స్ ప్రెస్ (13351, 13352), కాకినాడ-తిరుపతి ఎక్స్ ప్రెస్ (17250, 17249), సింహాద్రి ఎక్స్ ప్రెస్ (17240, 17239), తిరుపతి-పూరి ఎక్స్ ప్రెస్ (17479, 17480), మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (17220, 17219), రాయగడ-గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244, 17243), బిలాస్ వూర్ ఎక్స్ ప్రెస్ (17482, 17481) రైళ్లకు కొవ్వూరు రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా వునరుద్దరించాలని హోంమంత్రి అందజేసిన లేఖలో పేర్కొన్నారు. హోంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

# ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా కొత్తవలస

**● 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధానమంత్రి సంకల్పం ● ప్రజలందరి సహకారంతో దీనిని సాధించాలన్నది నరేంద్రమోడి లక్ష్యం ● ప్రజావసరాలు తీర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పథకాల అమలు ● వేపాడ మండలం వీలుపర్తిలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ● వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి ● విశాఖ-కిరండోల్ ఎక్స్‌ప్రెస్ ఎస్.కోటలో హాల్టు ● ఎస్.కోట నియోజకవర్గానికి రైల్వే మంత్రి వరాలు**



విజయనగరం, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశ ప్రజలందరి సహకారంతో భారత్ను 2047 నాటికి అభివృాఎద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి పనిచేస్తున్నారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తిలో, ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో కొత్త ఉత్సాహం తీసుకురావడం ద్వారా అభివృాఎద్ధి చెందిన దేశంగా తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందరి తోడుతో అందరి అభివృాఎద్ధి సాధిస్తూ అందరి విశ్వాసం(సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్) పొందాలన్నది ప్రధానమంత్రి శ్రీ మోడి గారి ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రజలకు అందజేస్తున్న అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు వాటిని అర్హులైన వారికి నూరుశాతం అందించే లక్ష్యంతో చేపట్టిన వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా విజయనగరం జిల్లా వేపాడ మండలం వీలుపర్తిలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వేమంత్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ కేంద్రంలో శ్రీ నరేంద్రమోడి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో దేశంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరిందన్నారు. పట్టణ ప్రాంతాలలో మాత్రమే వుండే ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరాను, గ్రామీణ ప్రాంతాల్లోనూ అందించడమనేది ఎవరూ ఎన్నడూ ఊహించలేదని, దీనిని ప్రధానమంత్రి సాధ్యంచేసి చూపించారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో రెండు విడతలుగా ప్రతి వ్యక్తికి ఇచ్చిన వ్యాక్సిన్ ఎందరికో ఆరోగ్య సంరక్షణ కలిగించిందన్నారు. గతంలో ఇంట్లో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రిలో చేర్పించాల్సి వస్తే ఆ ఖర్చులు ఎలా భరించాలనే ఆందోళన వుండేదిన, ఆయ్మూన్ భారత్ కార్డు ద్వారా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని మోదీ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పి.ఎం.ఉజ్వల యోజన గ్యాస్ పథకం ఎంతమంది అందుకున్నారని కార్యక్రమానికి హాజరైన మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కోవిడ్ సమయంలో ఎంతమంది రెండు దపాలుగా టీకాలు వేసుకున్నారని ప్రశ్నించారు. దీనికి బదులుగా అందరూ చేతులు పైకెత్తి తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో సంక్షేమ, అభివృాఎద్ధి పథకాలను రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తోందన్నారు. రాష్ట్రంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నవంబరు 25 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 156 గ్రామాల్లో యీ యాత్ర పూర్తయ్యిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా జీవన ప్రమాణాలు పెంచేందుకు గత నాలుగున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఏర్పాటైన పరిపాలన వ్యవస్థల వల్ల పథకాలను ప్రజలకు అందించడం సులువైందన్నారు.

ఎస్.కోట నియోజకవర్గానికి రైల్వేమంత్ర వరాలు : నియోజకవర్గంలో పర్యటించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పలు వరాలు ప్రకటించారు. కొత్తవలస రైల్వేస్టేషన్ ను ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కె.కె.లైన్ను డబుల్ లైన్గా మార్పు చేస్తున్నట్టు చెప్పారు. దీనివల్ల యీ మార్గంలో రైళ్ల రాకపోకలు పెరిగి అభివృాఎద్ధి చెందేందుకు మరింత అవకాశం ఏర్పడుతుందన్నారు. విశాఖ – కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలును ఎస్.కోట రైల్వే స్టేషనులో నిలిపేందుకు చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు కేటాయిస్తున్న నిధులను గణనీయంగా పెంచామని కేంద్ర రైల్వే మంత్రి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే రాష్ట్రంలో రైల్వేల ప్రాజెక్టుల కోసం రూ.800 బడ్జెట్ కేటాయించగా, విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్లో రూ.8000 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. యీ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఆయా స్టాళ్లను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టాల్ను సందర్శించి నిక్షయ్ మిత్ర కింద టి.బి.రోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. బ్యాంకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ను సందర్శించి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన, పి.బి.సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ స్కీమ్ పథకాల కింద లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో భూఆరోగ్య కార్డులు అందజేశారు. పి.ఎం. ఉజ్వల యోజన కింద పలువురు లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పి.ఎం.పోషణ యోజన స్టాల్ను సందర్శించి మహిళాశిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ సిబ్బంది తయారుచేసిన బూరెలు తదితర వంట పదార్ధాలను రుచి చూసి బాగున్నాయంటూ మెచ్చుకున్నారు. వికసిత్ భారత్ స్టాల్ను సందర్శించిన కేంద్ర మంత్రికి సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ అధికారి బి.తారకప్రసాద్ కేంద్ర పథకాల ప్రచార సామాగ్రి గురించి వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ క్యాలెండర్ను కేంద్ర రైల్వేమంత్ర, ఇతర ప్రముఖులు ఆవిష్కరించారు. యీ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, విశాఖ రైల్వే డి.ఆర్.ఎం. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ రాజధాని నుంచి ఇచ్చిన సందేశాన్ని కేంద్ర మంత్రి ఇతర ప్రముఖులు, కార్యక్రమానికి హాజరైన ప్రజలు తిలకించారు.



## జగన్ పాలన చేయటానికి అనర్హుడు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జగన్ పాలన చేయటానికి అనర్హుడని టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. జగన్ రాజ్యంలో పేదవాళ్ళు బతకలేరని, కరెంటు, నిత్యవసర సరుకులు అన్ని రేట్లు పెరిగిపోయి పేదవాళ్లు కొనలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. ఆల్ ఇండియా కావు ఫెడరేషన్ ద్వితీయ వార్షికోత్సవం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగింది. అలా తారక రామా రావు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆల్ ఇండియా కావు ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## సింహాచలం స్టేషన్‌కు అమృత భాగ్యం

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : సింహాచలం రైల్వేస్టేషన్ అభివృాఎద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృాఎత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృాఎద్ధి పనులను చేపట్టింది. అభివృాఎద్ధి పనుల ప్రారంభం సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని చెప్పారు. త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్ళు పట్టాలెక్కనున్నాయి. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోంది. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడొద్దు. ఏపీలో రైల్వేల అభివృాఎద్ధి కోసం 8వేల 406కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. భూ కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోంది. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయి. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయిఅని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.



## సర్కారు సంచలనం : ప్రభుత్వ సలహాదారులకు షాక్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : చక చక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా ప్రభుత్వ సలహాదారుల పదవులను రద్దు చేసింది. ఈ పదవులన్నీ దాదావుగా రాజకీయ ప్రయోజనాలతో కూడుకున్నవని విమర్శలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సర్కారు తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది.ముఖ్యంగా గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పిదాల్ని సవరించడంతో పాటు దొరపాలనగా తాము చేసిన ఆరోపణలకు కొనసాగింపుగా ఆయా చర్యల్ని, నిర్ణయాల్ని రద్దు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో మాజీ సీఎం కేసీఆర్ నియమించిన పలువురు ప్రభుత్వ సలహాదారుల నియామకాల్ని రద్దు చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే భారీ ఎత్తున ప్రభుత్వ సలహాదారులు రాజీనామాలు సమర్పించారు. మరికొందరు ఇంకా ఆ పదవుల్లోనే కొనసాగుతున్నారు. దీంతో ఆయా నియామకాల్ని రద్దు చేస్తూ శనివారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రద్దయిన నియమకాల్లో సలహాదారులు సోమేష్ కుమార్, చెన్నమనేని రమేష్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, జీఆర్ రెడ్డి, ఆర్ .శోభ వంటి వారు ఉన్నారు. ప్రభుత్వం వీరికి గతంలో ఇచ్చిన నియామక ఉత్తర్వుల్ని కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసేసింది.వాస్తవంగా ఏ ప్రభుత్వ హయాంలో అయినా నామినేటెడ్ పదవులు ఇచ్చి నియామకాలు చేపట్టినా ఆ తర్వాత సదరు ప్రభుత్వాలు కొనసాగకపోయే వేరే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా పదవుల్లో ఉన్న వారు గౌరవంగా రాజీనామాలు చేసి వెళ్లిపోవడం సంప్రదాయంగా వస్తోంది. అయితే కొందరు అధికారులు, నేతలు మాత్రం ఆయా పదవుల్లో కొనసాగితే మాత్రం కొత్త ప్రభుత్వాలు వారిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తోంది.

# మూడు పథకాలకు శ్రీకారం

- ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్
- వంద రోజుల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.



### గత ప్రభుత్వ సలహాదారులను తొలగించిన రేవంత్ ప్రభుత్వం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలు మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని రేవంత్ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు స్పెషల్ ఆఫీసర్లను కూడా రేవంత్ ప్రభుత్వం తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**రేవంత్ ప్రభుత్వం తొలగించింది వీరినే**

1. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్
2. ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ
3. సాంస్కృతిక, దేవాదాయ సలహాదారు కేవీ రమణాచారి
4. ప్రభుత్వ ప్రధాన సలహాదారు చెన్నమనేని రమేష్
5. హోంశాఖ సలహాదారు అనురాగ్ శర్మ
6. ముస్లిం మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్
7. అటవీ సంరక్షణ శాఖ ముఖ్య సలహాదారు శోభ

స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్నవారు వీరే..

1. ఇరిగేషన్ అడ్వైజర్ ఎస్కే జోషి
2. ఫైనాన్స్ డిపార్టుమెంట్ స్పెషల్ ఆఫీసర్లు జీఆర్‌రెడ్డి, శివశంకర్
3. ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ ఆఫీసర్లు సుధాకర్ తేజ
4. ఇంధన సెక్టార్ స్పెషల్ ఆఫీసర్లు రాజేంద్రప్రసాద్ సింగ్
5. ఉద్యాన శాఖ అడ్వైజర్ శ్రీనివాస్‌రావు

గత ప్రభుత్వ సలహాదారులతో పాటు స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్న అధికారుల నియామకాలను రద్దు చేస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీచేయడంతో వీరంతా ఇప్పుడు ఇంటిదారి పట్టనున్నారు. వీరి స్థానంలో ప్రొఫెసర్ కోదండరామ్, కొంత మంది అధికారులను ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## జనాభీష్టమే బలం బలగం

- గెలవకుండా ఎన్నో కుట్రలు చేశారు
- హౌస్ అరెస్ట్‌కు పాల్పడ్డారు
- నిధులను బ్లాక్ చేసే కుయుక్తులు
- పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం
- ప్రజల చైతన్యం ముందు బిఆర్ఎస్ జిమ్మిక్కులు తుత్తునియలు
- ప్రవాస భారతీయురాలు, నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి
- సోనియా , రాహుల్, ప్రియాంక, రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పాలకుర్తిలో విజయం సాధించడం ద్వారా చరిత్ర సృష్టించినట్టు అయిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి అత్తగారు మరియు రాజకీయ కుటుంబానికి చెందిన ప్రవాస భారతీయురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ కుటుంబం ఇకనుంచి సేవలు అందిస్తుందని ఆమె తెలియజేశారు. అసెంబ్లీలోని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో శనివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పోరాడటం కష్టసాధ్యమైనప్పటికీ ఎదురొడ్డి నిలిచామని చెప్పారు. తమ ప్రత్యర్థి మంత్రి హోదాలో ఉండి అనేక ఇబ్బందులు సృష్టించడం జరిగిందని వివరించారు. తాము 47,500 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచామంటే పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు తమపై ఉంచిన అపారమైన విశ్వాసమే కారణమని ఝాన్సీ రెడ్డి తెలియజేశారు. తాము ఎన్నికల బరిలో దిగినప్పుడే గెలవడం కష్టమని పలువురు చెప్పారని అన్నారు. తనకు గెలవగలమనే దీమా ఉండేదని, సిక్స్త్ సెన్స్ కూడా అదే చెప్పిందని అన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో నవంబర్ 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు హౌస్ అరెస్ట్ చేయించారని అన్నారు. తాము అమెరికాలో స్థిరపడినప్పటికీ ఇకనుంచి పాలకుర్తిలో విజయం సాధించిన నేపథ్యంలో బాధ్యత పెరిగిందని చెప్పారు.

అందువల్లనే పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటామని, వారి మనోభీష్టానికి అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని కూడా చెప్పారు. తమను ఓడించేందుకు అధికార పార్టీలో ఉన్న మంత్రి మరియు తమ ప్రత్యర్థి ఎన్నో జిమ్మిక్కులు చేశారని అన్నారు. అయినప్పటికీ తమ బలం మరియు ప్రజా బలగం ముందు అవతలి వాళ్ళ కుట్రలు పనిచేయలేదని చెప్పారు. ఎన్నికల్లో గెలువు అనేది తమకు చిరస్మరణీయమని, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తమ కుటుంబానికి మరువలేని ఎన్నికలని, ప్రజల విశ్వాసాన్ని మమ్ముచేసే ప్రసక్తి లేదని హనుమాన్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. తమకు నిధులు సైతం రాకుండా కుయుక్తులు పన్నారని, పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి , రాహుల్ గాంధీకి ,ప్రియాంక గాంధీకి, మల్లికార్జున ఖర్గేకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇతర కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

**ఎమ్మెల్యే పాదాభివందనం :** శాసన సభ్యురాలుగా విజయం సాధించిన హనుమాండ్ల యశస్విని రెడ్డి తన అత్తగారైన హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి కాళ్లకు నమస్కరించారు. ప్రమాణ స్వీకారానికి బయలుదేరి వెళ్లే ముందు ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.

## బస్ టికెట్ తీసుకుని ప్రయాణం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో నూతనంగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి సర్కార్ హామీల అమలుకు శ్రీకారం చుట్టింది. ఆరు గ్యారంటీల్లో భాగంగా రెండు స్కీమ్‌ల అమలుకు సోనియాగాంధీ బర్త్ డే సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం అమల్లోకి తీసుకొచ్చింది. ఒకటి మహాలక్ష్మి పథకం కింది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ సర్వీస్‌ను అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ముఖ్యమంత్రి రేవంత్ ప్రయాణం చేశారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణం చేశారు. తిరిగి వెళ్తూ రేవంత్ డ్డి టికెట్ తీసుకున్నారు. 10 రూపాయల బస్ టికెట్ తీసుకున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షల పెంచుతూ రెండో పథకాన్ని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

- వంద మంది ఎమ్మెల్యేలచే ప్రమాణం
- బీజేపీ ఎమ్మెల్యేల డుమ్మా

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ 100 మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించారు. కొంత మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. ఆయా కారణాల చేత ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి హాజరుకాలేకపోయారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంకా తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయలేదు. దీంతో వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఇక మాజీ సీఎం కేసీఆర్ గాయం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారు అసెంబ్లీకి రాలేదు. మాజీ మంత్రి కేటీఆర్ కూడా ఆస్పత్రిలో కేసీఆర్ దగ్గరే ఉండిపోవడంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీకే డుమ్మా కొట్టారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే అసెంబ్లీకి రామని.. ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు శాసనసభకు రాలేదు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం పూర్తికాగానే అసెంబ్లీని ఈనెల 14కు ప్రొటెం స్పీకర్ వాయిదా వేశారు.

**స్పీకర్ ఎన్నిక ఇలా..**

సోమవారం రోజు స్పీకర్ ఎన్నిక కోసం బులెటిన్ విడుదల కానుంది. స్పీకర్ నామినేషన్ల కోసం రెండు రోజుల గడువు విధించింది. ఈనెల 14న గురువారం తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి.

15 న రోజు స్పీకర్ ఎన్నిక జరగనుంది. 16న రోజు అసెంబ్లీ, మండలి జాయింట్ సెషన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించనున్నారు. శనివారం రోజు గవర్నర్ స్పీచ్‌కు ధన్యవాదాల తీర్మానం జరగనుంది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిప్లై ఇవ్వనున్నారు. స్పీకర్ రేసులో కాంగ్రెస్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు. దాదావుగా ఆయన పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. విపక్షాల నుంచి ఇంకెవరైనా వేస్తారేమో వేచి చూడాలి.

## తుమ్మితే ఊడిపోయే ముక్కులా ప్రభుత్వం

**బీజేపీ తెలంగాణ చీఫ్ జి. కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ముక్కులా ఉందంటూ బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే మజ్లిస్ పార్టీని మచ్చిక చేసుకుంటోందని ఆరోపించారు. అక్బరుద్దీన్ ఒవైసీని ప్రొటెం స్పీకర్ గా ఎంపిక చేయడం వెనకున్న ఉద్దేశం ఇదేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కాపాడుకునే ప్రయత్నంలో శాసన సభ సంప్రదాయాన్ని కాలరాసిందంటూ మండిపడ్డారు. సభలో సీనియర్లను పక్కన పెట్టి ఒవైసీని ప్రొటెం స్పీకర్ గా ఎంపిక చేయడం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాన్ని బయటపెడుతోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా తమ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో స్పీకర్ ఎన్నిక జరగకూడదని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై గవర్నర్ ను కలుస్తామని చెప్పారు. రెగ్యులర్ స్పీకర్ ఎన్నికయ్యాకే బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# స్నేహ హస్తం - మజ్లిస్ నేస్తం

- రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు
- పోచారం, హరీష్ రావులను కాదని అక్బరుద్దీన్‌కు అవకాశంపై విమర్శలు
- పాత మిత్రులు దగ్గరవుతున్నట్టేనా!
- బొటాబొటి మెజారిటీ నేపథ్యం
- పునరాలోచనలో పడ్డ కాంగ్రెస్
- అంతర్గతంగా కొనసాగుతున్న చర్చలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మజ్లిస్ పార్టీ మళ్లీ కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదావు దశాబ్దం న్నరకు పైగా రెండు పార్టీలు అవగాహనతో ముందుకు వెళ్లాయి. రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి రావడంతో, మజ్లిస్ పార్టీ సైతం కాంగ్రెస్ కు దూరమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్, మజ్లిస్ మధ్య రాజకీయ అవగాహన కూడా లేకుండా పోయింది. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ రాకపోవడం మరొకసారి మజ్లిస్ కు కలిసి వచ్చినట్టయింది. మ్యాజిక్ ఫిగర్ కు కేవలం నాలుగు సీట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా వచ్చాయి. దీంతో పాలక పక్షంలో ఒకింత ఆందోళన ఉంది. అయితే తాజాగా సంభవిస్తున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే రెండు పార్టీలు మళ్లీ దగ్గరవుతున్నట్టు తెలుస్తోంది.

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతుండటం తాజాగా ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన రెండు రోజులకే కొత్త రాజకీయం తెర మీదకు రావడం విశేషం. నూతన అసెంబ్లీ శనివారం సమావేశమైంది. ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఎంపిక పైన బీజేపీ ఆరోపణలు చేస్తోంది. ప్రొటెం స్పీకర్గా సీనియర్ సభ్యులను మాత్రమే నియమించాలనే నిబంధనలు ఉన్నా,అక్బర్ కు ప్రొటెం స్పీకర్ గా అవకాశం ఇవ్వటం ద్వారా ప్రభుత్వాన్ని కాపాడుకొనే వ్యూహాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో ఒప్పందం చేసుకుంటుందనే విమర్శలు మొదలయ్యాయి.

తెలంగాణ ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ వ్యవహరిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎమ్మెల్యేల్లో అందరి కంటే కేసీఆర్ సీనియర్. ఆ తరువాత హరీష్ రావు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సీనియర్లుగా ఉన్నారు. అయితే , వారిని కాదని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసింది. శనివారం సమావేశమైన అసెంబ్లీలో అక్బరుద్దీన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం నన్ను చేయించారు. ఇదే అంశం పైన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.

కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. ప్రొటెం స్పీకర్గా సీనియర్ సభ్యులను మాత్రమే నియమించాలన్నారు.అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉంటారని,ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. ప్రొటెం స్పీకర్గా సీనియర్ సభ్యులను మాత్రమే నియమించాలన్నారు. అక్బరుద్దీన్ను ప్రొటెం స్పీకర్గా నియమించి కాంగ్రెస్ ప్రభుత్వం సంప్రదాయాలను కాలరాసిందని కిషన్ రెడ్డి విమర్శించారు.

సీనియర్ సభ్యుడి ఆధ్వర్యంలోనే రెగ్యులర్ స్పీకర్ను ఎన్నుకోవాలన్నారు. స్పీకర్ ఎన్నికను నిలిపివేయాలని గవర్నర్ను కలసి ఫిర్యాదు చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. మజ్లిస్ పార్టీతో ఒప్పందం మేరకే అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ చేశారన్నారు. తుమ్మినా,దగ్గినా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందన్నారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే కాంగ్రెస్ మజ్లిస్తో అంటకాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.


అయితే మజ్లిస్ పార్టీతో బహిరంగంగా అవగాహనకు సంబంధించి ఇప్పటికే చర్చలు ప్రారంభం అయ్యాయని చెబుతున్నారు .ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు గిఫ్ట్
# కాంగ్రెస్ గెలుపు చరిత్రాత్మక

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజకమైన అందిస్తుందని అనడంలో సందేహం లేదని చెప్పారు. ఎన్నికల్లో సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు సంపూర్ణంగా వంద రోజుల్లో అమలు అవుతాయని శ్రీనివాస్ చెప్పారు. ఆరింటిలో రెండు పథకాలు అయినా పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ మరియు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాలను శనివారం నుంచి ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన నాలుగు పథకాలు కూడా వంద రోజుల్లో పూర్తి కసరత్తు జరిగిన అనంతరం అమలుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. ఈ విజయంతో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ లభించింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజలు రుణపడి ఉన్నారని, గెలువుతో సోనియాకు జన్మదినోత్సవ కానుక ఇచ్చినట్టు అయిందని పలుగుల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణలో బీజేపీ బలపడింది

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎన్ని విమర్శలు వచ్చినా, తప్పుడు ప్రచారం చేసినా బీజేపీకి ప్రజలు ఎనిమిది సీట్లు కట్టబెట్టారని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి ఓట్లు సీట్లు పెంచేందుకు కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తమపై నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుకున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో నాలుగు స్థానాలు గెలిపించారని.. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని నిరూపించారన్నారు. మోడీ గత తొమ్మిది సంవత్స రాల పాటు భద్రత, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశ గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అని కొనియాడారు. కరోనాను తట్టుకుని ఆర్థిక వురోగతి సాధిస్తున్న దేశం భారత్ దేశం అని చెప్పు కొచ్చారు. భారతదేశం చుట్టూ ఉన్న దేశాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని.. వాటిని ఆదుకున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అన్నారు. మోడీ వచ్చిన తర్వాత కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో కాల్పులు తగ్గిపోయాయన్నారు. భారతదేశం బార్డర్‌లో ఇంచు స్థలం కూడా కబ్జా కాకుండా జెండాలు పాతిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఆస్వాదిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మిగతా రాష్ట్రాలలో ఈవీఎంలు ట్యాంపర్ అవుతున్నాయని ఆరోపిస్తున్నారన్నారు. రేవు పార్లమెంట్‌లో 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారని తెలిపారు.

## కడియం శ్రీహరి వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలను బీజేపీ ఖండిస్తుందని ఆ పార్టీ నేత రఘునందనరావు అన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... కడియం సీనియర్ శాసనసభ్యుడిగా ఈ వ్యాఖ్యలు చేయడం తగదు. కడియం వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం.ఎంఐఎంతో బీఆర్ఎస్ అంటకాగితే మాకు సంబంధం లేదు. ప్రభుత్వంలో కడియం చేయాలనుకుంటే మాకు సంబంధం లేదు. ప్రజాస్వామ్య యుతంగా బీజేపీ ప్రతిపక్ష పాత్రను పోషిస్తుంది. సోషల్ మీడియాలో సొంతపార్టీ కార్యకర్తలు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయకూడదు. పార్టీకి వ్యతిరేకంగా పెడుతున్న పోస్ట్‌లను పార్టీ గమనిస్తుంది. నేను పెట్టిన పోస్ట్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే పెట్టాను. దానిలో తప్పు అర్థం తీసుకోవాల్సిన పని లేదు అని రఘునందనరావు తెలిపారు.

**Office of the Returning Officer**
**Saharayn Universal Multipurpose Society Limited, Bhopal**

**Notice**

All the esteemed members of Saharayn Universal Multipurpose Society Limited, Bhopal, are hereby informed that for constituting a Smaller Representative General Body, an election schedule was published on 25/11/2023, which is hereby postponed till further notice as per the direction of the Central Registrar, Cooperative Societies, New Delhi vide letter dated 30.11.2023.

**(R.K. Patil)**
**Assistant Commissioner & Returning officer**
**Saharayn Universal Multipurpose Society Limited, Bhopal**

సూర్య
హైదరాబాద్
ఆదివారం
10 డిసెంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

## మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనకు 75 ఏళ్లు

మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐక్యరాజ్యసమితిసెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అన్న మాటలు....యూనివర్సల్ డిక్లరేషన్ సాధారణ విలువలు మరియు విధానాలకు మార్గం చూపుతుంది, ఇది ఉద్రిక్తతలను పరిష్కరించడంలో మరియు మన ప్రపంచం కోరుకునే భద్రత మరియు స్థిరత్వాన్ని సృాఎష్టించడంలో సహాయపడుతుంది. ....ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను1948 డిసెంబర్ 10న ఆమోదించిన రోజును ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మానవ హక్కుల దినోత్సవాన్ని ఒక్కో సంవత్సరం ఒక్కో థీమ్ తో జరువుకుంటున్నారు. 2023 సంవత్సరం థీమ్ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయం . యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ యొక్క ఆమోదం మరియు ప్రకటనకు గుర్తుగా ఈ తేదీని ఎంచుకున్నారు. మానవ హక్కుల యొక్క ప్రపంచ ప్రకటన ఐక్యరాజ్యసమితి యొక్క మొదటి ప్రధాన విజయాలలో ఒకటిగా నిలిచింది. 4 డిసెంబర్ 1950న జరిగిన జనరల్ అసెంబ్లీ యొక్క 317వ సర్వసభ్య సమావేశంలో మానవ హక్కుల దినోత్సవాన్ని అధికారికంగా ఏర్పాటు చేయడం జరిగింది. జనరల్ అసెంబ్లీ తీర్మానం 423()ని ప్రకటించినప్పుడు అన్ని సభ్య దేశాలను మరియు ఆసక్తిగల ఏవైనా ఇతర సంస్థలను వారు తగినట్లుగా జరువుకోవాలని సూచించారు.

యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనేది మానవ హక్కుల చరిత్ర పత్రాలలో మైలురాయి వంటిది. ఇది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన మరియు సాంస్కృాఎతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించబడమీ కాక, మొట్టమొదటిసారిగా ప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబడాలని నిర్ణయించింది. మానవ హక్కుల రంగంలో చేసిన కృాఎషికి గాను ఐదు యేళ్లకొకసారిచ్చే బహుమతిని, ఇంకా ఈ సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతిని పొందిన వారికి అవార్డును ప్రధానం చేస్తారు. మానవ హక్కుల రంగంలో క్రియాశీలంగా ఉన్న అనేక ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలు ఈ రోజున ప్రజలకు అవగాహన చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపడతారు. జనరల్ అసెంబ్లీ డిక్లరేషన్ను ఆమోదించినప్పుడు, 48 దేశాలు అనుకూలంగా మరియు ఎనిమిది గైర్హాజరుతో ఇది అన్ని దేశాల ప్రజలు సాధించడానికి వీలైన సాధారణ ప్రమాణంగా ప్రకటించబడింది. దీని కోసం వ్యక్తులు, సమాజాలు జాతీయ మరియు అంతర్జాతీయ ప్రగతిశీల చర్యల ద్వారా కృాఎషి చేయాలని తీర్మానించారు. ప్రమాణాలు శాసనాత్మకం కంటే ఎక్కువ ప్రకటనాత్మకమైనది, కట్టుబడి కంటే సూచనాత్మకమైనదిగా అభివర్ణించారు. రాజకీయ, పౌర , ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృాఎతిక హక్కుల విస్తృాఎత శ్రేణితో కూడిన డిక్లరేషన్ బైండింగ్ డాక్యుమెంట్ కానప్పటికీ, ఇది 60 కంటే ఎక్కువ మానవ, హక్కుల సాధనాలను ప్రేరేపించింది. ఈ మానవ హక్కులు 30 ఆర్టికల్స్ గా పొందుపరచబడ్డాయి. ఆర్టికల్స్ 1-2 గౌరవం, స్వేచ్ఛ మరియు సమానత్వం యొక్క ప్రాథమిక భావనల హక్కుల గురించి, ఆర్టికల్స్ 35 జీవించే హక్కు మరియు బానిసత్వం మరియు చిత్రహింసల నిషేధం వంటి ఇతర వ్యక్తిగత హక్కుల గురించి, ఆర్టికల్స్ 611 మానవ హక్కుల యొక్క ప్రాథమిక చట్టబద్ధతను ఉల్లంఘించినప్పుడు వారి రక్షణ కోసం ఉదహరించబడిన నిర్దిష్ట పరిష్కారాల గురించి, ఆర్టికల్స్ 1217 ప్రతి దేశం లోపల కదలిక మరియు నివాస స్వేచ్ఛ, ఆస్తి హక్కు మరియు జాతీయత హక్కుతో సహా సంఘం పట్ల వ్యక్తి యొక్క హక్కుల గురించి, ఆర్టికల్స్ 1821 రాజ్యాంగపరమైన స్వేచ్ఛలు అని పిలవబడే ఆలోచనా స్వేచ్ఛ , అభిప్రాయ వ్యక్తీకరణ, మతం మరియు మనస్సాక్షి , వ్యక్తి యొక్క శాంతియుత సహవాసం, సమాచారాన్ని స్వీకరించడం మరియు అందించడం వంటితో పాటు ఆధ్యాత్మిక, ప్రజా మరియు రాజకీయ స్వేచ్ఛ, ఏదైనా మీడియా ద్వారా ఆలోచనలు పంచుకునే హక్కుల గురించి, ఆర్టికల్ 2227 ఆరోగ్య సంరక్షణతో సహా వ్యక్తి యొక్క ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృాఎతిక హక్కులను మంజూరు చేయుట గురించి తగినంత జీవన ప్రమాణాలకు విస్తారమైన హక్కును సమర్థిస్తుంది మరియు మాతృాఎత్వం లేదా బాల్యంలో వారికి ఇవ్వబడిన సంరక్షణ గురించి, ఆర్టికల్స్ 28-30 ఈ హక్కులను వినియోగించుకునే సాధారణ మార్గాల గురించి నిర్దేసించడం గురించి చెప్పడం జరిగింది.

మన దేశంలో ఇటీవల ఆసియా పసిఫిక్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇన్స్టిట్యూషన్స్ (ఎన్హెచ్ఆర్ఐ) సదస్సును న్యూ ఢిల్లీలో భారతదేశం ఎన్హెచ్ఆర్సి విజయవంతంగా నిర్వహించింది, యుడిహెచ్ఆర్ యొక్క శాశ్వత ప్రాముఖ్యతను దాని 'ఢిల్లీ డిక్లరేషన్'లో కూడా పునరుద్ఘాటించింది. మానవ హక్కుల కేంద్రీకృాఎత విధానాలు మరియు చట్టాల రూపకల్పనలో ప్రభుత్వాలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమై మానవ హక్కులను ప్రోత్సహించడం మరియు పరిరక్షించడం కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్హెచ్ఆర్ఐ లను ఏర్పాటు చేయడానికి ఒక కొలమానంగా 'పారిస్ సూత్రాల' ముసాయిదాకు ఇది మార్గనిర్దేశం చేసింది. మన దేశంలోని జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ మరియు అంతర్జాతీయ సమాజంలోని వాటాదారులందరికీ వారి గత మరియు భవిష్యత్తు చర్యలు మరియు బాధ్యతలను ప్రతిబింబించడానికి, మానవ హక్కుల ప్రచారం మరియు పరిరక్షణకు కృాఎషి చేయడానికి ఒక అవకాశం మరియు రిమైండర్గా పనిచేస్తుంది. ప్రజల పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృాఎతిక హక్కులను కాపాడేందుకు నిరంతరం కృాఎషి చేస్తోంది. వివిధ మానవ హక్కుల సమస్యలపై ప్రభుత్వ అధికారులు మరియు పౌర సమాజంలో అవగాహన పెంపొందించడంలో మరియు తన వివిధ కార్యక్రమాలు మరియు కార్యకలాపాల ద్వారా విధానాలు మరియు కార్యక్రమాలలో మానవ హక్కుల-కేంద్రీకృాఎత విధానాన్ని ప్రోత్సహించడంలో కూడా కమిషన్ దోహదపడింది. ప్రారంభమైనప్పటి నుండి గత 30 సంవత్సరాలలో, కమిషన్ 22.48 లక్షలకు పైగా కేసులను నమోదు చేసింది, 22.41 లక్షల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించింది. హక్కుల ఉల్లంఘన బాధితులకు రూ. 230 కోట్లు మానవ సాయంగా ఇప్పించింది. 1 డిసెంబర్, 2022 నుండి నవంబర్ 30, 2023 వరకు గత ఏడాది కాలంలో, కమిషన్ 80,376 కేసులను నమోదు చేసింది, ఇందులో 117 స్వయంప్రతిపత్తి కేసులు ఉన్నాయి. సంబంధిత ప్రభుత్వ అధికారుల విచారణ నివేదికలు మరియు దాని దర్యాప్తు బృాఎందాల ఫలితాల ఆధారంగా పాత మరియు కొత్త కేసులతో సహా 88,451 కేసులను పరిష్కరించింది. 390 కేసుల్లో కమీషన్ మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు రూ.18.27 కోట్లకు పైగా పరిహారంగా సిఫార్సు చేసింది. దాని పరిధిని విస్తృాఎతం చేయడానికి మరియు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి, హెచ్ ఆర్ సి నెట్ పోర్టల్ ను అనేక రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లను చేర్చి, ఫిర్యాదుల డూప్లికేషన్ను తొలగించడంలో మరియు కేసుల స్థితిని ట్రాక్ చేయడంలో సహాయం చేస్తుంది. వివిధ వర్గాల మానవ హక్కుల కారణాన్ని మెరుగుపరిచే నిర్దిష్ట సలహాలను జారీ చేయడానికి కమిషన్ తన ప్రయత్నాన్ని కొనసాగించింది. గత ఏడాది కాలంలో ఇది ఉద్దేశపూర్వకంగా స్వీయ-హాని మరియు ఖైదీల ఆత్మహత్యాయత్నాలను తగ్గించడం, లింగమార్పిడి వ్యక్తుల సంక్షేమాన్ని నిర్ధారించడానికి సంబంధించి సలహాలను జారీ చేసింది. వాతావరణ మార్పు, వ్యాపారం మరియు మానవ హక్కులు, మానసిక ఆరోగ్యం మెరుగుదలకు సంబంధించిన సమస్యలతో పాటు కమిషన్కు ప్రధాన ఆందోళనగా ఉన్న ఢిల్లీ-ఎన్సిఆర్లో వాయు కాలుష్యంపై నమోదు చేసిన స్వయంప్రతిపత్తి కేసుల విచారణను కమిషన్ కొనసాగిస్తోంది.

# రేవంత్ ఒక్కడే సీఎంగా అర్హుడు ఎందుకంటే?

**● అతడే ఒక సైన్యంగా మారి కాంగ్రెస్ను గెలిపించిన వైనం ● ప్రచారంలో ఎక్కడ చూసినా కనిపించింది రేవంత్ రెడ్డి మాత్రమే ● మూడు రాష్ట్రాలలో తప్పని కాంగ్రెస్ ఓటమి ● అయినా తెలంగాణలో అనూహ్య అధికారం ● సానుకూల పవనాలు వచ్చాయంటే రేవంత్ కారణం**

బి.వెంకట రమణ
9440740015



తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రదర్శిస్తున్న దుందుడుకు చర్యలు జనార్థం పొందుతునన్ఆయి. అనటంలో ఒదేహంలేదు. ఒంటిచేత్తో అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి కాక సీఎం పదవికి అర్హులెవరు లేరన్నది ఇప్పుడు కాంగ్రెస్లోనూ, తెలంగాణ సమాజాన్ని ఆలోచింపచేస్తున్నాయి. అసలు సిఎం గా రేవంత్ కావటానికి అనేక కారణాలున్నాయని చెప్పకతప్పదు.

ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్.. మూడు రాష్ట్రాల్లో ఓటమి చెంది తే.. రెండు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. కానీ తెలంగాణలో మాత్రం అసాధ్యం అనుకున్న దానిని సుసాధ్యం చేయటంలో రేవంత్దే కీలక పాత్ర అన్నది కాంగ్రెస్ అధిష్టానం గుర్తించినట్టయ్యింది. అత్యంత బలమైన కేసీఆర్ను ఢీకొట్టి అధికారం అందుకొంది కాంగ్రెస్ పార్టీ. హస్తం పార్టీకి అధికారం అందడానికి ప్రధాన కారణాలు చాలా ఉన్నాయి. అందులో ప్రధానమైంది రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర. ఆ యాత్రతో కాంగ్రెస్ కేడర్లో నూతనోత్తేజం వచ్చింది. మునుపెన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ కేడర్ యుద్ధానికి సిద్ధమైంది. రాహుల్ గాంధీ రాష్ట్రంలో చేపట్టిన జోడో యాత్రలో రేవంతడ్డి పాల్గొని.. స్థానిక సమస్యలను అధినాయకత్వానికి తెలిసేలా చేశారు. టీపీసీసీ చీఫ్గా బాధ్యతలు నిర్వర్తించడం అనేదిమాములు విషయం కాదు. ఆ పొజిషన్లో ఎవరు ఉన్నా కేసీఆర్ ధాటికి కాస్తోకూస్తో వెనుకంజ వేసేవారు. కానీ రేవంతడ్డి అలా కాదు.. కేసీఆర్ పై అంటే.. రేవంతడ్డి డబుల్గా అన్న సందర్భాలను మనం చూశాం. ప్రచార సభలు, సమావేశాలు, రోడ్ షోలు, మీడియాతో ఇంటర్వ్యూలు ఇలా ఎన్నికల వేళ తెలంగాణలో కాంగ్రెస్ నుంచి ఎక్కడ చూసిన రేవంత్ రెడ్డి మాత్రమే కనిపించాడు. ఒక్కడే సైన్యంగా మారి రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలువు బాధ్యతను తన భుజాలపైకి ఎత్తుకున్నారు. పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడం కోసం అలుపెరగకుండా పోరాటం చేశాడు.

పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకం దగ్గరి నుంచి తెలంగాణలో పార్టీని ఆయన పరుగులు పెట్టిస్తూనే ఉన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కు సానుకూల పవనాలు వచ్చాయంటే అందుకు రేవంత్ కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రజల్లో పార్టీకి లభిస్తున్న ఆదరణను ఓట్లుగా మార్చారు. ఎన్నికల ప్రచారంలో అగ్రనేతలుగా ఉన్న రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీ కూడా తెలంగాణపై దృాఎష్టి పెట్టారు. అందులోభాగంగానే టైం దొరికినప్పుడల్లా రాష్ట్రానికి వచ్చి వెళ్లారు. ఇక ప్రచార టైంలో అయితే ఇక్కడే మకాం వేశారు. అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి తమవంతు బాధ్యతను నిర్వర్తించారు.ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రేవంతడ్డి హాత్సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. రాహుల్ జోడో యాత్ర తర్వాత దీన్ని చేపట్టడం పెద్ద టాస్క్ అని చెప్పాలి. ఎందుకులే అనుకుంటే ఇవాళ కాంగ్రెస్కు అధికారమూ వచ్చేది కాదు. స్థానిక నాయకత్వాన్ని కలువుకుంటూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ యాత్ర దిగ్విజయంగా పూర్తిచేశారు. అధికార బీఆర్ఎస్ యాత్రకు ఎన్ని అడ్డంకులు సృాఎష్టించాలని చూసినా వాటిని చేధించుకుంటూ తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాహుల్ తో పాటు రేవంత్ రెడ్డి చేపట్టిన యాత్రలు ఓ బిగ్ బూస్ట్ ఇచ్చాయన్నది వాస్తవం. దీన్ని ఎవరూ కాదనలేరు.రెండుసార్లు అధికారం. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి. కల్వకుంట్ల చంద్రశేఖర్రావు. అలాంటి వ్యక్తిని ఢీకొట్టాలంటే ఎన్ని గట్స్ ఉండాలి. ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలి. టీపీసీసీ చీఫ్ స్థానంలో రేవంత్ కాకుండా మరెవ్వరూ ఉన్న రాష్ట్రంలో అసలు కాంగ్రెస్ వేవ్ వచ్చి ఉండేదా? కేసీఆర్ను మాటకు మాట అనే వ్యక్తి రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా.. అంటే అది రేవంతడ్డి మాత్రమే. మిగతా ఒకరిద్దరు నేతలు ఉండవచ్చు కానీ.. రేవంత్ రెడ్డి అంత అగ్రెసివ్గా దూసుకువెళ్లే తత్వంవారిలో లేదనే చెప్పుకోవాలి. పోలీసు కేసులతో బెదిరింపులకు దిగినా బెదరని నైజం అందుకే.. రేవంతడ్డి ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్ రెడ్డి దూకుడు ప్రదర్శించాడు. టీపీసీసీ చీఫ్గా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి అభ్యర్థులను గెలిపించుకోవా ల్సిన బాధ్యత తనపై ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే ఆయన కూడా ప్రచారాన్ని తనదైన శైలిలో కొనసాగించారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడానికి అవసరమైతే పదిమెట్లు తగ్గుతా అన్నాడు రేవంతడ్డి. అందుకుతగ్గట్టుగానే సీనియర్లను కలువుకుంటూ ముందుకెళ్లాడు. ఆ తర్వాత పార్టీని వదిలివెళ్లిన కీలక నేతలను వాపస్ రప్పించడంపై ఫోకస్ పెట్టాడు. ముఖ్యనేతలుగా ఉన్న గడ్డం ప్రసాద్కుమార్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లను పార్టీలోకి తీసుకొచ్చారు. అంతేకాదు వాళ్లకు టికెట్లు ఇప్పించి గెలిపించుకున్నారు.కేసీఆర్ను ఢీకొట్టే లీడర్ రేవంతడ్డి. ఇది కొద్దిరోజుల క్రితం విన్నప్పుడు చాలా మంది నమ్మని మాట. కానీ నవ్వులను రేవంత్ పట్టించుకోలేదు. సైలెంట్గా తన పనిచేసుకుంటూ వెళ్లాడు. ఇవాళ ఈ స్థాయికి వచ్చాడు. ఒకరకంగా చెప్పాలంటే ప్రస్తుతం తెలంగాణలో కేసీఆర్ను ఢీకొట్టే లీడర్ ఉన్నాడని ప్రపంచానికి తెలిసింది. ప్రజలకు కూడా ఆ విశ్వాసం కల్పించాడు. తాను ఉన్నాననే సంకేతం జనాల్లోకి వెళ్లేలా రేవంత్ రెడ్డి ప్లాన్గా ప్రతిదీ చేసుకుంటూ వచ్చాడు.ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ ఇటీవల జరిగిన పరిణామాలు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీచేస్తారని తెలియడంతో అధిష్టానం రేవంతడ్డిని అక్కడ బరిలో దింపింది. అధిష్టానం ఆదేశాలను ధిక్కరించకుండా పోటీకి సై అన్నాడు. అక్కడ కేసీఆర్ను ఓడించడమే లక్ష్యంగా రేవంత్.. రాష్ట్రమంతటా ప్రచారం చేస్తూనే కామారెడ్డిలో క్యాంపెయినింగ్ చేశారు. అయితే ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలిచాడు. కానీ నైతిక విజయం మాత్రం రేవంతడ్డిదే. ఎందుకంటే ఒకవేళ అక్కడి నుంచి రేవంత్ పోటీ చేసి ఉండకపోతే కేసీఆర్ గెలిచేవాడని అనలిస్టులు చెబుతున్నామాట. గడచిన రెండు మూడు దశాబ్దాలుగా ఓటమి ఎరుగని కేసీఆర్ను.. ఓడించింది మాత్రం రేవంతడ్డి.తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్. అలాంటి పార్టీని కాదని 2014లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ను గెలిపించారు. ఆ తర్వాత 2018లోనూ రికార్డు మెజార్టీతో మరోసారి కేసీఆర్నే ఆదరించారు. ఇక అక్కడినుంచి కాదుకాదు అంతకుముందునుంచే కేసీఆర్ వ్యూహాలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చచ్చిపోయింది. ఎంతలా అంటే తెలంగాణ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే తెలంగాణ అనేంతలా పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ వాటన్నింటీ నుంచి బయటపడేసేలా కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలునింపిందిమాత్రం రేవంతడ్డి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. అంతేకాదు కాంగ్రెస్ బలమైన శక్తిగా మార్చి అధారం అందించిన గొప్ప నేతగా నేడు రేవంత్ కీర్తించబడుతున్నాడు.మొత్తంగా సీనియర్లు సీఎం పోస్టుకు రేసులో మేం ఉన్నామంటూ ముందుకు వచ్చారు. వారంతా లాబీయింగ్ చేసుకున్నా... ఎవరివల్ల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అన్నది మేటర్ అటు హైకమాండ్కు... ఇటు రాష్ట్ర ప్రజలకు క్లియర్ కట్గా తెలుసు గనక సీఎం అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ సరైన నిర్ణయం తీసుకుని రేవంత్కి పట్టం కట్టింది.. మధ్యప్రదేశ్, రాజస్థాన్ తరహాలోనే పార్టీ దెబ్బ తినవచ్చుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఈ విషయాన్నే హిందుస్థాన్ టైమ్స్ తన ఎడిటోరియల్ పేజ్లో విశ్లేషించింది. ఉత్తరాదిన మూడు రాష్ట్రాల్లో ఓడిపోవడానికి కారణాలను స్పష్టంగా చెబుతూ.. తెలంగాణలో రేవంతడ్డి లాంటి లీడర్ ఉండడం వల్లే విజయం సాధ్యమయ్యిందంటూ చెప్పుకొచ్చింది. రేవంతడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇస్తేనే అన్ని వర్గాలు సంతోషిస్తాయన్న సీనియర్ జర్నలిస్టులు, రీసెర్చ్ ఫెల్లోస్ మాట. అలా హిందూస్తాన్ టైమ్స్లో ఓ ఆర్టికల్ను ప్రచురించారు. ఆ ఆర్టికల్ను చదివితే మీకే తెలుస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ విజయానికి రేవంతడ్డి ప్రధాన కారకుడు అయ్యాడని అందులో రాశారు. అన్ని విషయాల్లోనూ రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ సమర్థవంతంగా ముందుకు వెళ్లిందని గుర్తుచేశారు. యువకుడు, ఉత్సాహవంతుడు రేవంతడ్డి. అందరిని కలువుకుని చివరికి తనను విభేధించే సీనియర్లతో సైతం సఖ్యతగా మెలిగి ముందుకెళ్లాడు. కేసీఆర్ పాలనలో అంధకారంలో చిక్కుకుపోయిన యువతలో రేవంతడ్డి ధైర్యాన్ని నింపాడని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను సమర్థవంతంగా ఎండగట్టడంతో పాటు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగాడని మేధావులు రేవంత్ను కీర్తిస్తున్నారు.కాంగ్రెస్ పాత ముఖాలకు స్వస్తి పలికి కొత్తవారిని ప్రోత్సహించాలని.. అప్పుడే ప్రజల్లో పార్టీపై ఓ నమ్మకం ఏర్పడుతుందని భావించిన రేవంతడ్డి అదే స్ట్రాటజీని వర్కవుట్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. కొత్తవారికి అవకాశం ఇచ్చే విధంగాకాంగ్రెస్ అడుగులు ఉండాలని సూచిస్తున్నారు. ఇందుకు ఉదహరణగా మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ రిజల్ట్ను పోల్చి చూసుకోవాలంటున్నారు. వెటరన్లతో లాభం లేదనే విషయాన్ని గ్రహించాలంటున్నారు. అశోక్ గెహ్లాట్, దిగ్విజయ్సింగ్, కమల్నాథ్ లాంటి సీనియర్ల నాయకత్వంలో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమిపాలైంది. ఇలా డీటెయిల్డ్ అనలాసిస్ను ప్రముఖ ఇంగ్లీష్ దినపత్రిక హిందూస్థాన్ టైమ్స్ ప్రచురించింది.ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్ పేరు కాకుండా వేరే ఏ నిర్ణయం తీసుకున్నా భవిష్యత్లో దాని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం అయితే ఉంటుందన్న భావన చాలా మందిలో ఉంది. . ఎందుకంటే ఇప్పుడు అధికారంలోకి తీసుకువచ్చిన వ్యక్తికే బాధ్యతలు అప్పగిస్తేనే.. మళ్లీ తర్వాత జరిగే పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్రంలో మున్ముందు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువు నల్లేరుమీద నడక అవుతుందన్న వాస్తవాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించినట్టే కనిపిస్తోంది.

# కొత్త ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ప్రజా ప్రతినిధులు

నేదునూరి కనకయ్య
9440245771

**● గత ప్రభుత్వ హయాంలో ప్రజలు బాధలు చెప్పనే పరిస్థితి లేనివైనం ● కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో అనూహ్య నిర్ణయాలతో జనాతిరేక హర్షాలు ● సుదీర్ఘ సమస్యల పరిష్కారాలకు మార్గాల అన్వేషణలకు దొరికిన అవకాశాలు ● ఇక జిల్లా, మండల స్థాయిలోనూ ప్రజాదర్బారులు నిర్వహణ అవశ్యం ● కేవలం ఒక్క రోజులోనే వేలాది వినతులు రావటం ప్రజల బాధలకు నిదర్శనం**

భారతదేశానికి స్వాతంత్రం 1947 సంవత్సరం ఆగస్ట్ 15 రోజున వచ్చింది.1950లో భారత రాజ్యాంగం భారత దేశాన్ని సర్వసత్తాక గణతంత్ర స్వామ్యవాధ లౌకిక రాజ్యాంగ ప్రకటించుకోవడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తూ గణతంత్ర రాజ్యంగా ఏర్పడ్డాం. ఐదేళ్లకు ఒక సారిజరిగే చట్ట సభల్లో ఓటర్లు ప్రజాస్వామ్యబద్ధంగా వయోజన ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుంది.స్వరాష్ట్ర సాధన కొరకు ఆరు దశాబ్దాలుగా జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది యువత' విద్యార్థులు బలిదానాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం టి'ఆర్.ఎస్( బి.ఆర్.ఎస్) ప్రభుత్వ ఆధీనములో 10 సంరాలపాలనకు విజ్ఞులైన ఓటర్లు చరమగీతం పాడారు. కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ సీట్లు ఇచ్చి నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు.రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వం ప్రజల యువత 'మహిళా బి'సి 'ఎస్సీ 'ఎస్టీ ' ఆశలు ఆకాంక్షలు అవసరాలు కోటి ఆశలు తీర్చే ఆర్థిక ఉపాధి అవకాశాలు విస్తృాఎత పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పాలనలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే వాతావరణాన్ని సృాఎష్టించి సుపరిపాలన స్థాపనకు సమాయత్తం కావాలి. టి 'ఆర్ 'ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందు బాటులో లేక తమ అనుయాయుల ద్వారా పరోక్ష ప్రచ్ఛన్న పాలనకు పాల్పడ టం వల్ల ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య గాప్ ఏర్పడి ప్రజా సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోక పోవడం వల్ల ప్రజలు అసహ అసంతృాఎప్తికి గురై. తమ అసహణాన్ని అసంతృాఎప్తిని తమ ఓటు అనే ఆయుధంతో వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థులు అమలు కాని హామీలు' మనీ మద్యం' మోసపూరిత ప్రకటనలు వివిధ' ప్రలోభాలతో వోటర్లను ప్రభావితం చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు నెలకొన్నాయి.ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మళ్లీ ఎన్నికల సమయంలోనే దర్శనం ఇచ్చే సంస్కృాఎతి రాజ్యమేలటం శోచనీయం.నూతన ప్రభుత్వం ఈ సంస్కృాఎతిని అంతం చేయాలి. స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రతి రోజూ ఉదయం ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి వాటి పరిశీలన పరిష్కారం కోసం సత్వర నిర్ణయాలు తీసుకొని సామాన్యుని సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇచ్చిన మెరుగైన పాలనా విధానాలకు నూతన ప్రభుత్వం పూనుకోవాలి.

ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారని అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ అన్నారు .కానీ వాస్తవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. ప్రజలకు అందుబాటులో లేక పోవడమే ప్రజాప్రతినిధి లక్ష్య మైయింది. ప్రజలకు అందుబాటులో ఉండక తమ ఏజెంట్ల ద్వారా భూకాబ్జా లాండ్ మాఫియాకు ప్రాజెక్టుల్లో కమిషన్స్ కు పాల్పడడంతో దోపిడి చేయడమే తమ కార్యాచరణగా ఎం 'ఎల్ 'ఏ లు సామాజిక సేవగా రూపాంతరం చెందడం శోచనీయం. ఈ విధానం మారాలి. అధికారులలో మార్పు రావాలి.



ప్రజా ప్రతినిధుల ప్రచ్చన పాలన తో నియోజక వర్గ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు .పేదరికం రైతాంగ ' యువత 'విద్యార్థి సమస్యలు' నిరుద్యోగం 'ఆర్థిక అసమానతలు' ప్రాంతీయ అసమానతలు సామాజిక వ్యత్యాసాలు రాజ్య మేలుతున్నాయి.

ప్రతి ఎమ్.ఎల్ .ఏ తన నియోజక వర్గ పరిధిలో 3 నెలలకు ఒక సారి ప్రభుత్వ అధికార్లు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీల ప్రతనిధులతో ప్రభుత్వ పథకాలు అమలు సమీక్ష అంశాల మీద సదస్సులు నిర్వహించాలి. ప్రతి నియోజ వర్గానికి వివిధ రంగాలలో నివుణులైన వ్యక్తులు ఆర్థిక వేత్తలు న్యాయ నివుణుల విద్యావేత్తలు డాక్టర్స్ సోషల్ థింకర్స్ తో అడ్వైజరీ కమిటీ వేయాలి.

ప్రజాప్రతినిధులు నిర్ణీత సమయంలో వారి వారి నియోజకవర్గాలలో ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రజలందరినీ కలసివారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారాల పట్ల శ్రద్ధ చూపాలి.నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నెలవారీ క్యాలెండర్ విడుదల చేసి కార్యాచరణకు పూనుకోవాలి. ప్రజలకు ఉపాధి హామీ' ఆదాయాల సృాఎష్టి. ఆస్తులు' సంపదను సృాఎష్టించే ప్రణాళికలను అమలు చెయ్యాలి..

తమ నియోజక వర్గ పరిధిలో భౌగోళిక పరిస్థితి లభించే సహజవనరులు స్థాపించే పరిశ్రమల పట్ల అధ్యయనం చెయ్యాలి. తమ నియోజక వర్గంలో వ్యవసాయ 'పారిశ్రామిక 'సేవా రంగాల అభివృాఎద్ధి 'మార్కెట్ అభివృాఎధి' రవాణా 'రోడ్ల విస్తరణ పట్ల నిర్ణీత కాలములో పూర్తి చేసే ప్రణాళికలు అమలు పట్ల ఆసక్తి శ్రద్ధ చూపాలి.ప్రజల అవసరాలను దృాఎష్టిలో పెట్టుకొని ప్రజాభిప్రాయం ప్రకారం అభివృాఎధి సంక్షేమం కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు పథకాల అమలుకు కృాఎషి చెయ్యాలి.ప్రాజెక్టులకు కావలసిన నిధులు నియామకాలు 'వసతులు కల్పన మహిళా యువజన సంక్షేమం సామాన్యుని సాధికారిత సాధనా మొన్నగు అంశాలలో సూక్ష్మ 'స్థూల స్థాయి ప్రణాళికలు రూపొందించి అమలు చెయ్యాలి .ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా వారి నియోజకవర్గంలోఓట్లు వేసిన ప్రజలతో అభివృాఎధి సంక్షేమం 'విద్య 'వైద్యం పర్యావరణం' ప్రకృాఎతి రక్షణ పచ్చదనం : .పరిశుభ్రత 'స్వచ్ఛ భారత్ .'తాగునీరు 'సాగునీరు 'కరెంటు డ్రైనేజ్ 'మౌలిక వసతులు' గృాఎహ సౌకర్యం బిసి 'ఎస్సీ 'ఎస్టీ మైనారిటీల సంక్షేమం అభివృాఎద్ధి మొన్నగు కార్యక్రమాల మీద ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహించాలి. ప్రభుత్వ అధికారులతో పనులను సమీక్ష చెయ్యాలి .ప్రభుత్వ అధికారులు తప్పని సరిగా సమీక్ష సమావేశాలకు హాజరు కావాలి. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లో చేర్చాలి పాలనలో జవాబుదారీతనం 'పారదర్శనికతకు పెద్ద పీట వెయ్యాలి.

. గల్లి నుండి ఢిల్లీ వరకు వార్డు సభ్యుడు మొదలుకొని పార్లమెంటు సభ్యుని వరకు. ప్రజాప్రతినిధులు నియోజక వర్గ ప్రజలకు అన్ని వర్గాలకు అందుబాటులో ఉండాలి. 'గెలువు పల్లెల్లో నివాసం పట్టణాల్లో అన్న చందంగా గెలిచిన ప్రజాప్రతినిధులు పట్టణాల్లో నగరాల్లో నివాసం ఉండడం వలన ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.తమ సమస్యలు విన్నవించుకోవడనికి గాను గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం రవాణా సౌకర్యాలు ఉపయోగించుకొని తెల్లవారక ముందే ప్రజా ప్రతినిధి నిద్రలేవక ముందే పట్టణాలలో ప్రజా ప్రతినిధి ఇంటి ముందు ప్రజలు ప్రత్యక్షమై సమస్యలను చెప్పుకోవడం జరుగుతుంది.ఈ విధానం లో మార్పు రావాలి. ప్రజల సమయం డబ్బు వృాఎధా అవుతుంది. పజల వద్దకుప్రజాప్రతినిధులు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి . అప్పుడే ప్రజాస్వామ్యం ప్రగతి ఫలాలు సామాన్యునికి అందుతాయి. ప్రభుత్వ అధికారులతో ప్రజలతో కలిసి సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే అభివృాఎధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది..సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం జరిగి ప్రజల జీవన ప్రమాణాలు కొనుగోలు శక్తి సామర్థ్యాలు పెరిగి ఆర్థిక వృాఎద్ధి సిద్ధిస్తుంది. ప్రజాస్వామ్యం యొక్క విలువలు ఇనుమడిస్థాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకులు ప్రజలే నిజమైన ప్రభువులు అన్న సత్యాన్ని ప్రజా ప్రతినిధులు మరిచిపోకూడదు. ప్రతి గ్రామములో జరిగే గ్రామ పంచాయితీ నిర్వహించే గ్రామ సభకు ఎంపి ఎమ్మెల్యే తప్పకుండా హాజరు కావాలి గ్రామాభివృాఎద్ధికి కావలసిన ప్రాజెక్టులను మంజూరీ చేయించి మౌలిక.వసతుల కల్పనలో క్రియాశీలక పాత్ర పోషించాలి. ఎన్నికలప్పుడు ఓట్ల కొరకు పోటీ పడిన స్ఫూర్తిని ఎన్నికల తర్వాత ఎన్నికైన శాసనసభ్యులు అభివృాఎధి సంక్షేమ పథకాల అమలులో చూయించాలి. ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన అంశాలను తమ నియోజక వర్గ స్థాయిలో అమలు చేయడానికి సూక్ష్మ స్థూల స్థాయి ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి . ప్రజాప్రతినిధులు ఎల్ల వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి. మెరుగైన ప్రజాసేవలు అందిస్తూ ప్రజల విశ్వాస పరిరక్షకులుగా భారత గణతంత్ర బలోపేతానికి క్రమశిక్షణ కలిగిన సైనికులుగా నిలువాలి. ప్రజా ప్రతినిధులు ప్రజల ఆశలు' ఆకాంక్షల సాధనకు సారథులుగా నిలువాలని ఆశిద్దాం.

## ఎంపీ బహిష్కరణ: నేరం అనైతికం, కానీ శిక్ష అప్రజాస్వామికం.

తృాఎణమూల్ ఎంపీ మొహువా మొయిత్రీ ని లోక్ సభ అనైతిక వర్తనం,ధిక్కారం ప్రాతిపదికన బహిష్కరించింది.అధికార పక్షం 'ఇది తన చర్య కు సరైన శిక్ష ' గా భావిస్తుండగా, ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈ విషయంలో జరిగిన నేరానికన్నా శిక్ష మరీ కఠినం అనిపిస్తుంది .

ఆమె పాల్పడిన లేదా చేసినట్టు ఆరోపించబడ్డ పార్లమెంట్ నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిది పార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది.సభ్యులుగా అనైతిక వర్తనం. అధికారిక వెబ్ సైట్ ద్వారా పార్లమెంట్ లో ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తన వ్యక్తిగత ఖాతా పాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్ సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కార చర్యగా నేరారోపణ.అలా చెయ్యడం మామూలే నంటూ,అయినా అది ధిక్కార చర్యగా నిబంధనల్లో రాసి లేదన్నది ఆమె వాదన.ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకుని,వారి ప్రత్యర్థి కంపెనీ పై లోక్ సభ లో ప్రశ్నలు గుప్పించడం ద్వారా అనైతికం గా ప్రవర్తించడం. ఈ విషయాలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరిపి లోక్ సభ కు నివేదిక అందజేసింది.పార్లమెంట్ చర్చ చేపట్టి ఆఘమేఘాల మీద ఆమె సభ్యత్వాన్ని రద్దు చేసింది.అదేగాక చర్చలో ఆమె వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వకపోవడం కూడా సరైన నిర్ణయం కాదు. ముఖ్యంగా పార్లమెంట్ లో ప్రశ్నలన్నీ స్పీకర్ అంగీకారంతోనే అనుమతించ బడతాయి.కారణం చెప్పకుండానే ఒక ప్రశ్నను తిరస్కరించే అధికారం ఆయనకు ఉంటుంది.కాబట్టి ఫలానా ప్రశ్న అనుమతించ బడిందంటే,దానిపై మరో మాట అక్కరలేదు.ఆమె వేసిన ప్రశ్నలు ఒక కంపెనీ ని టార్గెట్ చేసినట్టున్నా, పార్లమెంట్ గౌరవానికి కానీ,దేశ శ్రేయస్సు కు గానీ నష్టమేమీ లేదు.ఒక వేళ లంచం తీసుకుని ఆ పని కి పాల్పడ్డా అందుకామె సభ్యత్వం రద్దు చెయ్యడం మరీ పెద్ద శిక్ష.పైగా అలా రద్దు చెయ్యడం ద్వారా ఆమెతో పాటు,ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాన్ని కూడా శిక్షించినట్టే భావించాలి.వారి గొంతు పార్లమెంట్ లో విన్పించే అవకాశం దూరం చేసినట్టే కదా. కాబట్టి ఆమె వాదన ని వినడం తో బాటు,సభ్యత్వం రద్దు కాకుండా మందలింపు,జరిమానా లాంటివి విధిస్తే సరిపోయేదని నా అభిప్రాయం. డబ్బులు తీసుకుని ప్రశ్నలడగడం,ఒక కంపెనీ ప్రయోజనాల్ని వెనకేసుకు రావడం ఒక సభ్యుడు చెయ్యగల నేరం అయినప్పుడు అదే పని ఎన్నికల ఫండింగ్ తీసుకుని పెద్ద స్థాయిలో ఒక పార్టీ చేస్తేనో?! ప్రజాస్వామిక సమాజం ఆలోచించాల్సిన సీరియస్ విషయమిది. **– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ, పార్వతీపురం. 94408 36931.**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## డైనమిక్ పోర్ట్‌తో టెక్నో స్పార్క్ గో వచ్చేసింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 2023: గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో తమ నూతన స్పార్క్ గో 2024 ను ఆవిష్కరించింది. దీని ధర రూ. 6,699 నుండి ప్రారంభమవుతుంది. స్పార్క్ గో సిరీస్ 2020లో ఆవిష్కరించిన నాటి నుండి, ఇది మొత్తం గేమ్-ఛేంజర్‌గా మారింది. దీనిని భారతీయ అభిరుచులకు తగినట్లు గా రూపొందించారు. స్పార్క్ గో 2024 లో 3జిబి ర్యాం+64జిబి ర్యాం వేరియంట్ కేవలం రూ 6699తో వస్తుంది!టెక్నో మొబైల్ ఇండియా సీఈఓ , అరిజీత్ తలపత్రా మాట్లాడుతూ విప్లవాత్మకమైన స్పార్క్ గో 2024 విడుదల దేశం అంతటా సాంకేతికతను స్వీకరించడాన్ని ప్రోత్సహించే మా విస్తృత మిషన్‌లో కీలకమైన పురోగతిని సూచిస్తుంది. ఈ వినూత్న స్మార్ట్‌ఫోన్ యాక్సెసిబిలిటీని పునర్నిర్వచించనుంది. డిజిటల్ విభజనను తగ్గించడంలో మా అచంచలమైన నిబద్ధత, అధునాతన సాంకేతికతను ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడాలనే మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.
స్పార్క్ గో 2024 ప్రతి భారతీయునికి సాధికారత కల్పించాలనే మా అన్వేషణకు నిదర్శనంగా పనిచేస్తుంది అని అన్నారు.
స్పార్క్ గో 2024 డిసెంబర్ 7, 2023 నుండి సమీపంలోని రిటైల్ అవుట్లెట్లు, అమెజాన్‌లో అందుబాటులో ఉంటుంది.




### సింజెంటా ట్రేడ్‌మార్క్ గ్రామ్‌ఆక్సిన్‌కు

## భారతీయ హక్కులు



న్యూఢిల్లీ - భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్-డి-ఆధారిత పంటల రక్షణ తయారీ, మార్కెటింగ్ కంపెనీలలో ఒకటైన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్, సింజెంటా నుండి భారతదేశ మార్కెట్లో ఉపయోగం కోసం గ్రామ్‌ఆక్సిన్ ట్రేడ్‌మార్క్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది.
క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అంకుర్ అగర్వాల్ ఇలా అన్నారు, దిగుబడిని మెరుగుపరచడానికి, రైతులకు లాభాలను పెంచడానికి, కలుపు సంహారకాలు పంటల రక్షణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగంగా మారాయి. గ్రామ్‌ఆక్సిన్ ఎ అనే ట్రేడ్‌మార్క్ కొనుగోలును సూచిస్తుంది. హెర్బిసైడ్ కేటగిరీలో మా పాదముద్రను విస్తరింపజేయడానికి మా ప్రయత్నంలో ముఖ్యమైన ముందడుగు. గ్రామ్‌ఆక్సిన్ అనేది విస్తృత-స్పెక్ట్రమ్ హెర్బిసైడ్ విభాగంలో విస్తృతంగా గుర్తింపు పొందిన ట్రేడ్‌మార్క్.
క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ యొక్క పోర్ట్‌ఫోలియోకు గ్రామ్‌ఆక్సిన్ ట్రేడ్‌మార్క్ జోడించడం భారతదేశం అంతటా ఎక్కువ మంది రైతులకు దాని పరిధిని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నారు. క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ యొక్క నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్ పోర్ట్‌ఫోలియో ఇప్పటికే పరిశ్రమ-ప్రముఖ బ్రాండ్లను కలిగి ఉంది.

### విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం కలసి పనిచేయనున్న

## ఏథర్ ఎనర్జీ, హీరో మోటోకార్ప్



ఎలక్ట్రిక్ వెహికల్ విభాగంలో అగ్రగామిగా ఉన్న ఏథర్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కోసం ఇంటర్ ఆపరబుల్ ఫాస్ట్ ఛార్జింగ్ నెట్వర్కును భారతదేశం వ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో మోటోకార్ప్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక సహకారం ఏథర్ ఎనర్జీ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్లను, ఏథర్ గ్రిడ్స్ మరియు హీరో మోటోకార్ప్ ఛార్జింగ్ స్టేషన్లు లను సజావుగా ఏకీకృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, దీనికి 1,900 పైగా ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్ల నెట్వర్క్తో 100 నగరాలను కవర్ చేస్తుంది. కంబైన్డ్ ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఈవీ వినియోగదారులకు అసమానమైన మరియు సౌకర్యవంతమైన యాజమాన్య అనుభవాన్ని అందిస్తూ దేశంలోనే అతిపెద్దదిగా మారనుంది.
ఏథర్ ఎనర్జీ సహ-వ్యవస్థాపకుడు, సీటీఓ స్వప్నిల్ జైన్ మాట్లాడుతూ, ఇంటర్ ఆపరబుల్ ఫాస్ట్ ఛార్జింగ్ నెట్వర్కు వేదికను ఏర్పాటు చేసేందుకు హీరో మోటోకార్ప్తో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను వృద్ధి చేయడంలో భారతీయ ఓఈఎం ()లు సహకరించడం కోసం ఇది భారీ విజయం. ఈ భాగస్వామ్యం వినియోగదారులకు దేశవ్యాప్తంగా విస్తృతమైన ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్కు యాక్సెస్ చేయడానికి మార్గం సుగమం చేస్తూ, ఈ శ్రేణిలో ఆందోళనను తగ్గిస్తుంది. లైట్ ఎలక్ట్రిక్ కంబైన్డ్ ఛార్జింగ్ సిస్టమ్ () సాంకేతిక ఆధిక్యత మరియు ఇది భారతదేశం కోసం తయారు చేయబడినది అనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, మరిన్ని ఓఈఎం ()లు ఈ ప్రమాణాన్ని అనుసరించడం లాభదాయకంగా ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము అని తెలిపారు.

### పొగాకు ఉత్పత్తులపై యువతలో

## మెటావర్స్, అడ్వర్‌గేమ్స్ అవగాహన



వైటల్ స్ట్రాటజీస్ గెర్మ్ కృత్రిమ ఆధారిత-ఆధారిత మార్కెటింగ్ మానిటరింగ్ సర్వీస్, పొగాకు కంపెనీలు గ్లోబల్ స్మోకింగ్ రేట్లు మరియు కఠినమైన ప్రకటనల నిబంధనలతో పోరాడు తున్నాయని, మెటావర్స్ అనుభవాల నుండి పాడ్క్యాస్ట్లు, నాన్-ఫంగబుల్ వరకు నవల డిజిటల్ మార్కెటింగ్లో పెట్టుబడి పెట్టడం ద్వారా కనుగొంది. టోకెన్ కళ మరియు అంతకు మించి. ఈ క్రమబద్ధీకరించబడని ఖాళీలు యువ ప్రేక్షకులచే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి, కొన్ని అంచనాల ప్రకారం 51% మంది మెటావర్స్ పాల్గొనేవారు 13 లేదా అంతకంటే తక్కువ వయస్సు గలవారికి తాజా నిబ్ధనలపై అవగాహనకి శ్రీకారం చుట్టాయి. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగం తగ్గుముఖం పడుతోంది మరియు ధూమపానం చేసేవారు మరణిస్తున్నందున వారి బాటమ్ లైన్ను రక్షించడానికి పొగాకు పరిశ్రమ తదుపరి తరం వినియోగదారులను కట్టిపడేయాల్సిన అవసరం ఉంది అని వైటల్ స్ట్రాటజీస్లోని గ్లోబల్ పాలసీ అండ్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ నందిత మురుకుట్ల అన్నారు. టెర్మ్యాక్క తాజా నివేదికలో, కొత్త వినియోగదారులను చేరుకోవడానికి పరిశ్రమ ఆన్లైన్లో ప్రతిదాన్ని ప్రయత్నించడాన్ని మేము చూస్తున్నాము, నిబంధనలు బలహీనంగా ఉన్న ఇంటర్నెట్లోని ప్రతి మూలలో ప్రకటనలను ఉంచడానికి వారి విస్తారమైన మార్కెటింగ్ బడ్జెట్లను నొక్కడం. ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, వారు లక్ష్యంగా చేసుకున్న ఖాళీలు యువ ప్రేక్షకులతో నిండి ఉన్నాయి. ప్రభుత్వాలు మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మా డేటా చూపిస్తుంది: పొగాకు మార్కెటింగ్ను అరికట్టడానికి ఈ డిజిటల్ సాధనాల ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి తక్షణమే స్మార్ట్ విధానాలు మరియు అమలు అవసరం. అని వివరించారు.

### డిజిటల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలపై

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టాటా మోటార్స్ ఒప్పందం



ముంబై: భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, తన వాణిజ్య వా హన వినియోగదారులకు ఆకర్షణీయమైన డిజిటల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడానికి భారతదేశ అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంక్ అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టాటా మోటార్స్ వాణిజ్య వాహన విని యోగదారుల కోసం ఆర్థిక సేవల సౌలభ్యాన్ని పెంపొందించడంలో ఈ సహకారం గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ భాగ స్వామ్యం కింద, టాటా మోటార్స్ కస్టమర్లు ఇప్పుడు టాటా మోటార్స్ ఆన్‌లైన్ సేల్స్ ప్లాట్‌ఫాం, వినూత్నమైన టాటా ఇ-గురు మొబైల్ అప్లికేషన్ ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెహికల్ ఫైనాన్సింగ్ సొల్యూషన్లను సజావుగా యాక్సెస్ చేయ వచ్చు. డిజిటల్ ఎకోసిస్టమ్‌లో ఆర్థిక సేవల ఏకీకరణ క్రమబద్ధమైన ప్రక్రియను ఇది నిర్ధారిస్తుంది, కస్టమర్లు తమ అవస రాలకు తగిన విధంగా తమకు నచ్చిన ఫైనాన్షియర్‌ను స్ట్రీమ్ లైన్ చేయబడిన ప్రక్రియతో ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ సహకారంపై టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ మాట్లాడుతూ, కస్టమర్ కేంద్రిత కంపెనీగా, టాటా మోటార్స్ ఆన్‌లైన్ సేల్స్ ప్లాట్‌ఫామ్, ఇ-గురులో మా కస్టమర్లకు సులభమైన, సౌకర్యవంతమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అందించేందుకు వీలుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌ను చేర్చడం పట్ల మేం సంతోషిస్తున్నాం. ఈ భాగస్వామ్యం వినూత్న పరిష్కారాల ద్వారా కస్టమర్ అనుభవాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నైపుణ్యాన్ని, రీచ్‌ను ఏకీకృతం చేయడం ద్వారా, మా కస్టమర్లకు వారి ప్రత్యేక అవసరాలకు తగిన ఆర్థిక ఎంపికల శ్రేణితో సాధికారత కల్పించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ సహకారం ఒక ఉత్పత్తి సమర్పణలు, కస్టమర్ సేవ రెండింటిలోనూ రాణించాలనే మా నిబద్ధతలో కీలకమైన దశ అని అన్నారు.

## విక్టర్ లాజిస్టిక్స్ ఫ్లీట్‌కు 10 ఫోర్స్ అర్బానియా జోడింపు



హైదరాబాద్: తెలంగాణలోని సికింద్రాబాద్‌లోని మిలీనియం గార్డెన్‌లో ఘనంగా జరిగిన ఒక వేడుకలో హైదరాబాద్ కోచ్ బిల్డర్స్ (అధీకృత ఫోర్స్ మోటార్స్ డీలర్) ద్వారా 10 ఫోర్స్ అర్బానియాలను విక్టర్ లాజిస్టిక్స్‌కు డెలివరీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కోచ్ మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ మాచా మాట్లాడుతూ, ఈ వాహనాలను విక్టర్ లాజిస్టిక్స్‌లో చేర్చి, జేపీ మోర్గాన్ సిబ్బంది రాకపోకలకు వినియోగించనున్నారు. ఫోర్స్ అర్బానియా భారతీయ మార్కెట్‌లో పోల్చదగిన ఉత్పత్తి లేకుండా తనదైన స్వంత తరగతిలో ఉంది. ఇది గ్లోబల్ ట్రావెలర్ కోసం నిజంగా అంతర్జాతీయ స్టైలింగ్, సౌకర్యం, భద్రత, పనితీరును అందిస్తుంది. ప్రీమియం టూర్ అండ్ ట్రావెల్స్, ఆతిథ్య పరిశ్రమ కార్పొరేట్ ప్రయాణాలకు అర్బానియా అనువైనది. అర్బానియా ఎంతో సామర్థ్యం కలది, బహుముఖమైనది. ఇది సీనియర్ మేనేజ్ మెంట్ ప్రయాణానికి షటిల్ వ్యాన్‌గా లేదా అత్యంత ఉన్నతమైన విహారయాత్రల కోసం టూర్ వ్యాన్‌గా అయినా, ప్రతి రకమైన కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా రూపాంతరం చెందుతుంది. అర్బానియా భారతదేశంలో రూపొందించబడింది, అభివృద్ధి చేయబడింది మరియు ఇటలీ, జర్మనీ, జపాన్, స్పెయిన్, యూకే, అమెరికా నుండి ప్రముఖ డొమైన్ నిపుణులచే మెరుగుపరచబడింది. ఇది సెగ్మెంట్‌లోని అత్యుత్తమ ఆఫర్లతో ప్రామాణీకరించబడింది, ప్రతి ప్రయాణీకుడికి గరిష్ట స్థలాన్ని అందిస్తుంది. క్లాస్ సీటింగ్ సౌకర్యం, ఎయిర్ కండిషనింగ్, భద్రత, కస్టమర్ యొక్క ప్రయాణాన్ని ఆహ్లాదకరం చేసే ఆలోచనాత్మకమైన సౌకర్యాలను అందిస్తుంది.

## ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్

డిసెంబర్, 2023: ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బ్యాంక్ యువత కోసం తమ క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను విస్తరిస్తూ ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డ్‌ను పరిచయం చేసింది. నేటి జెన్ జెడ్ జనరేషన్ కోసం రూపొందించబడిన ఈ కార్డ్, మా ఫీచర్ మర్చంట్స్ ప్రయోజనాలను కార్డు హోల్డర్లకు అందించటంతో పాటుగా పూర్తి చెల్లింపు సౌలభ్యం, అనేక రెఫరల్ ప్రయోజనాల ద్వారా అద్భుతమైన జీవనశైలికి సంబంధించిన ఆఫర్లను అందించడానికి కార్డ్ రూపొందించబడింది. ఈ కార్డ్ కస్టమర్‌కు చెల్లింపు సౌలభ్యాన్ని అందిస్తుంది, ఎందుకంటే వారు పూర్తిగా చెల్లించవచ్చు లేదా సులభమైన రుసుము ఆధారిత ఈఎంఐలకు మార్చవచ్చు. మాస్టర్ కార్డ్ శక్తివంతమైన , ఈ కార్డ్ యువత మనసు పరంగా ఇంకా యువతరం ఆలోచనలు కలిగిన వారికి విభిన్న జీవనశైలి అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది,




స్తోమత, సౌలభ్యం, పెరిగిన కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌పై దృష్టి సారిస్తుంది.'యువత కోసం నూతన ఆవిష్కరణలు సంబంధిత కొత్త ఉత్పత్తులను రూపొందించడంలో మా నిబద్ధతను నిజంగా ప్రతిబింబించే ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము' అని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బ్యాంక్‌లోని హెడ్ క్రెడిట్ కార్డ్ బిజినెస్ శిరీష్ భండారి అన్నారు. ఈ కార్డ్ క్రెడిట్ కార్డ్ వినియోగంతో యువత సంబంధాన్ని పునరుజ్జీ వింపజేస్తుంది, ఇది వడ్డీ రహిత కార్డ్గా ఉపయో గించబడే దాని స్వాభావిక సామర్థ్యం కారణంగా, అలాగే ఈఎంఐల ద్వారా ఫ్లెక్సిబుల్ బిల్ రీపేమెంట్లు వంటి స్మార్ట్‌గా క్యూరేట్ చేయబడిన ఫీచర్లు , శక్తివంతమైన, ప్రయోజనం కలిగించే రిఫరల్ ప్రోగ్రామ్, ఇది సామాజిక అనుసంధానాన్ని మెరుగు పరచడానికి, ప్రత్యేకమైన, సంబంధిత వ్యాపారి భాగస్వామ్యాలను పెంచడానికి ఉద్దేశించ బడింది. నేటి యువ వినియోగదారులకు సౌలభ్యం, సౌలభ్యం ప్రత్యక్ష అనుభవాలను అందించడంలో మా నిబద్ధతను వెల్లడి చేయగల ఈ కార్డ్ సామర్థ్యంపై మాకు నమ్మకం ఉంది... అని అన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్‌లో రిటైల్ కార్యకలాపాలను విస్తరించిన ఫెనెస్టా



భారతదేశంలో అతిపెద్ద విండోస్ అండ్ డోర్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందటం తో పాటుగా తమ విభాగంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతున్న, ఫెనెస్టా, మరో కొత్త షోరూమ్‌ను ప్రారంభించడంతో తమ రిటైల్ కార్యకలాపాలను విస్తరించింది. ఈ ప్రత్యేకమైన షోరూమ్ అనంతపురంలో ఆరంభించింది. ఈ సందర్భంగా ఫెనెస్టా బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ మాట్లాడుతూ, విభిన్న ఉత్పత్తుల శ్రేణితో, మా కస్టమర్ల పట్ల మేము చూపుతున్న అంకితభావం మా స్థిరమైన వృద్ధికి ఆజ్యం తోడ్పడింది. ప్రతి నూతన షోరూమ్ ప్రారంభం, మా కస్టమర్లు మా పట్ల చూపుతున్న నమ్మకానికి నిదర్శనం. ఇది అసమానమైన సేవలను అందించడానికి మేము చేసిన ప్రతిజ్ఞను సైతం పునరుద్ఘాటిస్తుంది. ఈ షోరూమ్‌లు కేవలం ప్రాంగణాలు మాత్రమే కాదు; కస్టమర్లు మా ఉత్పత్తులలో తమను తాము లీనం చేసుకోగలిగే, మా బ్రాండ్ తత్వశాస్త్రాన్ని గ్రహించి, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునే డైనమిక్ పాయింట్లు. మా సరికొత్త షో రూమ్ ప్రారంభోత్సవం దేశవ్యాప్తంగా సమగ్రంగా విస్తరించేందుకు కొనసాగుతున్న మా మిషన్లో షోరూమ్ కీలకమైన ముందడుగుగా నిలుస్తుంది అని అన్నారు. మా భాగస్వాములు, వాటాదారుల అందిస్తున్న తిరుగులేని మద్దతు, చూపుతున్న మహోన్నత నమ్మకంతో, మేము ఈ గొప్ప స్థాయికి చేరుకున్నాము. మా ప్రయాణం ఇప్పటివరకు అసాధారణమైన దానికి తక్కువ ఏమీ కాదు, ఇప్పుడు మేము రాబోయే సంవత్సరాల్లో వేగవంతమైన వృద్ధికి సిద్ధంగా ఉన్నాము. పటిష్టమైన మార్కెటింగ్ వ్యూహం, విభిన్న ఉత్పత్తుల శ్రేణి, టైర్ 2, టైర్ 3 మార్కెట్లపై దృఢంగా దృష్టి పెట్టడం ద్వారా ఈ స్థాయి విజయం సాధించబడింది. మా విధానంలోని ప్రతి అంశం అనుబంధం మరింత గా పెంపొందించడానికి, జ్ఞానాన్ని అందించడానికి, మా విలువైన కస్టమర్ల కోసం శాశ్వతమైన జ్ఞాపకాలను సృష్టించడానికి ఖచ్చితంగా రూపొందించబడింది అని అన్నారు.

### 2000 ఎన్ఎస్ఈ-జాబితాలో

## మహిళా సీఈఓల కంపెనీలు 5% మాత్రమే

న్యూఢిల్లీ నిధులను అందచేసే ప్రముఖ సంస్థ ఎడెల్గివ్ ఫౌండేషన్, ఫైనాన్స్, ఎకనామిక్స్ లో మహిళలకు నాయకత్వం వహించే మార్గాల పై ఒక అధ్యయనాన్ని విడుదల చేసింది. భారతదేశంలో మహిళా నాయకత్వ బాధ్యతలలో నెమ్మదిగా కలుగుతున్న పురోగతిని నివేదిక తెలియచేసింది - నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన 2000 (5%) కంపెనీలలో కేవలం 100 కంపెనీలు మాత్రమే మహిళా సీఈఓలను కలిగి ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రఖ్యాత జర్నలిస్టు ఫాయే డిసౌజా, షమిక రవి, ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి, భారత ప్రభుత్వం, మధ్య అనధికార సంభాషణ ఉంది. విస్తృతమైన ద్వితీయ పరిశోధనతో పాటు, ఈ సమగ్ర అధ్యయనం పరిశ్రమలలోని సీనియర్ ఫైనాన్స్ పాత్రలలో 55 మంది మహిళా నిపుణులతో విస్తృతమైన ఇంటర్వ్యూలను చేర్చింది.తమ వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడానికి విస్తృత మద్దతు, వ్యవస్థల అవసరాన్ని ప్రతిబింబిస్తూ, కార్యాలయంలోని సవాళ్లతో ప్రత్యక్ష అనుభవం ఉన్న మహిళా నాయకుల నుండి విలువైన, అత్యంత విలువైన స్థాయిల అభిప్రాయాల సమాచారాన్ని ఈ అధ్యయనం అందిస్తుంది.
వివరాలకు శ్రద్ధ, సహానుభూతి, నాయకత్వంలోని అనేక ఇతర అంశాల పరంగా స్త్రీలు మగవారి కంటే చాలా మెరుగ్గా ఉన్నప్పటికీ, వారికి లేనిది వ్యూహాత్మక ఆలోచన మాత్రమే. ఎందుకంటే ఇది నిర్మించబడాలి, చదువుకు సంబంధించిన డిగ్రీ ద్వారా పొందడం సాధ్యం కాదు. వ్యూహాత్మక ఆలోచనలో మహిళలకు మద్దతు ఇవ్వడానికి పెట్టుబడులు చాలా తక్కువగా ఉన్నాయి.
మహిళా నాయకుల ప్రణాళికను రూపొందించడం పై, ఎడెల్గివ్ ఫౌండేషన్ యొక్క సీఈఓ నగ్మా ముల్లా మాట్లాడుతూ, నాయకత్వ స్థానాల కోసం మహిళలతో ప్రణాళికను ఏర్పాటు చేయడం కంపెనీల అభివృద్ధికి కీలకం. ఈ ప్రయత్నంలో నివేదిక కీలకమైన మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఇది విభిన్న నాయకత్వ అభిప్రాయాల యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తుంది. మహిళా ఉద్యోగులను పెంపొందించే వ్యూహాలను వివరిస్తుంది. మధ్యస్థ - యాజమాన్యం యొక్క డ్రాపౌట్ రేట్లు, మెరుగైన బ్యాక్-టు-వర్క్ విధానాల కోసం వాదించడం వంటి క్లిష్టమైన సమస్యలను కూడా నివేదిక పరిష్కరిస్తుంది. వినూత్నమైన, సమీకృత సంస్థాగత వృద్ధిని పెంపొందించడానికి అవసరమైన నైపుణ్యం కలిగిన మహిళా నాయకుల స్థిరమైన కొనసాగింపును నిర్ధారిస్తూ, మహిళల సాధికారత కోసం ఈ సిఫారసులు కీలకమైనవని అన్నారు.




### 7,000 ఈవీ ఛార్జింగ్ యూనిట్ల కోసం భారత్ పెట్రోలియం

## టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఒప్పందం




ముంబయి : భారతదేశం అంతటా పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడంలో సహ కరించుకోడానికి ఫార్చ్యూన్ 500, ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ మహారత్న ఎనర్జీ కంపెనీ అయిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారతదేశ ఎలక్ట్రిక్ వాహనాల విప్లవానికి మార్గదర్శిగా పేరు గాంచిన టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొయూనిట్లకోసం బిలిటీ లిమిటెడ్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. టాటా ఈవీ యజమానులు తరచుగా సందర్శించే ప్రదేశాలలో ఛార్జర్లను ఏర్పాటు చేయడానికి ఈ సహకారం బీపీసీఎల్ విస్తృత ఇంధన స్టేషన్ల నెట్వర్క్ మరియు భారతీయ రహదారులపై తిరుగుతున్న 1.15 లక్షలకు పైగా టాటా ఈవీల నుండి టీపీఈఎం యొక్క అంతర్దృష్టులను ఉపయోగించుకోనుంది. అదనంగా, బీపీసీఎల్ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఛార్జర్ వినియోగంపై అభిప్రాయాలను సేకరిస్తుంది. బీపీసీఎల్ దేశవ్యాప్తంగా 21,000 ఇంధన స్టేషన్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. వ్యూహం, పెట్టుబడులు, పర్యావ రణ లక్ష్యాలను సమ్మిళితం చేయడం ద్వారా సుస్థిరదాయకమైన భవిష్యత్తుకు కట్టుబడి ఉంది. వచ్చే ఐదేళ్లలో దాదాపు 7,000 ఎనర్జీ స్టేషన్లలో ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని కంపెనీ ల క్ష్యంగా పెట్టుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల యజమానులకు ఉండే శ్రేణి ఆందోళనలను తగ్గించడానికి, బీపీసీ ఎల్ దేశవ్యాప్తంగా 90కి పైగా ఎలక్ట్రిక్ వెహికల్ ఫాస్ట్ ఛార్జింగ్ హైవే కారిడార్లను ప్రారంభించింది. ప్రధాన రహదారులకు ఇరువైపులా ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ని నిర్ధారిస్తుంది. ఈ కారిడార్లు వివి ధ రహదారులపై 30,000 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్నాయి, ఇవి మెరుగైన ఈవీ సౌలభ్యం, యాక్సెసిబిలిటీకి భరోసా ఇస్తున్నాయి. బీపీసీఎల్ రిటైల్ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2040 నా టికి నికర శూన్య కార్బన్ ఉద్గారాలను సాధించాలనే దేశం యొక్క ఆశయానికి అనుగుణంగా బీపీసీఎల్ నిరంతరం కృషి చేస్తోంది. ఇది సుస్థిరదాయకమైన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి, ప్రాధాన్యతనిచ్చే సమగ్ర డీకార్బనైజేషన్ వ్యూహంలోనూ ఒక భాగం. బీపీసీఎల్ ఇప్పటికే హైవేల అంతటా ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల భారీ స్థాయి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. ఈవీ అనేది ఒక సహకార రంగం. టీపీఈఎంతో చేతులు కలప డం బీపీసీఎల్, టీపీఈఎం ఈవీ గేమ్‌ను తదుపరి స్థాయికి తీసుకువెళుతుంది.

## అకో బీమాతో ఫోన్‌పే వ్యూహాత్మక భాగస్వామ్యం

ఫోన్పే ప్లాట్ఫారమ్లో నేరుగా వినియోగదారులకు సమగ్ర కార్ మరియు బైక్ బీమా ఉత్పత్తులను అందించడానికి గానూఅకో జనరల్ ఇన్సూరెన్స్ఫోన్పే తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ భాగస్వామ్యం ఫోన్పే యొక్క భారీ పంపిణీ నెట్వర్కు అకో కస్టమర్-ఫస్ట్ అప్రోచ్ ను అనుబంధిస్తుంది, తద్వారా బీమాను దాని వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండే ఆర్థిక వర్గంగా మార్చింది. ఫోన్పే వినియోగదారులు అకో బీమా ఆఫర్ల నుండి ప్రయోజనం పొందుతారు, ఇది సరసమైన ధరలను మాత్రమే కాకుండా పరిశ్రమలో ప్రముఖ క్లెయిమ్లు మరియు సేవా అనుభవాన్ని కూడా అందిస్తుంది. ఈ భాగస్వామ్యం భారతదేశం అంతటా మిలియన్ల మంది కస్టమర్లకు సహజమైన, సరసమైన మరియు నమ్మదగిన బీమా కవరేజీని అందించడానికి అకో మరియు ఫోన్పే అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఈ భాగస్వామ్యం గురించి మా సంజీవ్ శ్రీనివాసన్, సిఆఓ అకో జనరల్ ఇన్సూరెన్స్, మాట్లాడుతూ ఫోన్పే తో ఈ భాగస్వామ్యం భారతదేశంలో బీమాను ప్రజాస్వామ్యీకరించే మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అకో కస్టమర్-ఫస్ట్ అప్రోచ్ మరియు ఫోన్పే స్తారమైన పంపిణీ నెట్వర్కు కలపడం ద్వారా, మిలియన్ల మంది కస్టమర్లకు సాటిలేని విలువను మరియు సౌకర్యాన్ని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము, బీమాను సులభతరం చేయడానికి మరియు అందుబాటులో తీసుకురావడానికి మా నిబద్ధతను బలపరుస్తుంది. అని తెలిపారు ఫోన్పే ఇన్సూరెన్స్ సిఈఓ విశాల్ గుప్తా మాట్లాడుతూ భారతదేశంలో బీమా ల్యాండ్స్కేపును ఫోన్పే మారుస్తోంది. కొనుగోలు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తూనే, మా కస్టమర్లకు అత్యుత్తమ బీమా ఉత్పత్తి ఎంపికను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. అకోతో భాగస్వామ్యం, దాని ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత విధానానికి ప్రసిద్ధి చెందింది, మా నిబద్ధతను నెరవేర్చడానికి మరియు భారతదేశంలో డిజిటల్ బీమా పురోగతికి చురుకుగా సహకరించడానికి మాకు అధికారం ఇస్తుంది. అని తెలిపారు.

### అమెజాన్ ఫ్యాషన్‌పై మళ్లీ వచ్చిన

## వార్డ్ రోబ్ రిఫేష్ సేల్




బెంగళూరు : ఒణికించే చలి దగ్గర పడటంతో, అమేజాన్ ఫ్యాషన్ వారి ఇప్పుడు తమ 13వ ఎడిషన్ తో ఉన్న అత్యంత అంచనా వేయబడిన వార్డ్ రోబ్ రిఫష్ సేల్‌తో మీ వార్డ్ రోబ్‌కు పునరుత్తేజం కలిగించే సమయం ఇది. డిసెంబర్ 8 నుండి 13 వరకు, ఈ ఆరు రోజుల షాపింగ్ విలాసం ప్రముఖ అంతర్జాతీయ, దేశంలో అభివృద్ధి చెందిన ఫ్యాషన్ బ్రాండ్స్ యైన వాన్ హ్యూసెన్, వీరో మోడా, లెవీస్, ఆడిడాస్, ప్యూమా, ఫాసిల్, టైటాన్, అమెరికన్ టూరిస్టర్, మోకోబర, గివా, జెనీమ్, లాక్మే, లోరియల్ పారిస్, ఫారెస్ట్ ఎసన్షియల్స్, ద బాడీ షాప్, ఇంకా ఎన్నో బ్రాండ్స్ విస్తృత శ్రేణిపై ఆకర్షణీయమైన డీల్స్, ఆఫర్స్‌ను అందిస్తోంది.మనం 2023కి వీడ్కోలు చెబుతున్న సందర్భంలో, రాబోయే సంవత్సరం ముగింపు సంబరాలు-క్రిస్మస్ బ్రంచెస్, ఇళ్లల్లో జరుపుకునే పార్టీలు, వివాహాలు కోసం, ప్రయాణాలు, కొత్త సంవత్సరం సంబరాలు కోసం మీ వార్డ్ రోడ్‌ను మెరుగుపరిచే అవకాశాన్ని సద్వినియోగం చేయండి. 1200+ బ్రాండ్స్ లో 45 లక్షలు + స్టైల్స్‌కి పైగా ఎంపికను అన్వేషించండి. మీ వార్డ్ రోబ్‌ను సరైన సమయంలో పునరుద్ధరించడానికి దుస్తులు, హ్యాండ్ బ్యాగ్స్, వాచీలు, జ్యూవెలరీ, సౌందర్య అవసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ప్రభావితపరిచే డీల్స్ శ్రేణి యొక్క ప్రయోజనం పొందండి.ఫ్యాషన్ ఉత్సుకత కలిగిన వారు ప్రత్యేకమైన 8 పిఎం డీల్స్, కనీసం 30% తగ్గింపుతో బై మోర్, సేవ్ మేర్, అదనంగా 20% వరకు తగ్గింపు సహా వివిధ డీల్స్ అన్వేషించవచ్చు. ప్రముఖ బ్రాండ్స్ కొనుగోలుతో ఉచిత బహుమతులు, క్లియరెన్స్ స్టోర్‌పై కనీసం 70% తగ్గింపుతో ఉచిత బహుమతులు పొందవచ్చు. వార్డ్ రోబ్ రిఫష్ సేల్‌తో, మీ సంవత్సరాంతం సంబరాలను మేము కవర్ చేస్తున్నాం. సీజన్ సంబరాలు, ఆపై కూడా మీ స్టైల్‌ను పునరుత్తేజం చేయడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయండి అని ప్రకటించింది.

## హెల్త్ బులెటిన్ విడుదల : నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నిర్వహించిన తుంటి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైన నేపథ్యంలో డాక్టర్లు ఆయనను సాధారణ రూమ్ కు మార్చి పోస్ట్ ఆపరేషన్ కేర్ అందిస్తున్నారు.దాదావు నాలుగు గంటల పాటు శ్రమించి డాక్టర్లు ఆయనకు సర్జరీ పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో 24 గంటల్లో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆస్పత్రి డాక్టర్లు వివరాలు శనివారం సాయంత్రం వెల్లడించారు. ఈ వివరాలు ఆయన అభిమానులకు ఊరటనిచ్చేలా ఉన్నాయి. ఇప్పటికే పలువురు వీఐపీలు కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు.కేసీఆర్ తాజా ఆరోగ్య పరిస్థితిపై సాయంత్రం 6గంటలకు యశోద ఆస్పత్రి హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఇందులో కేసీఆర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వెల్లడించింది.

సర్జరీ తర్వాత కేసీఆర్ కు తుంటి నొప్పి కూడా క్రమంగా తగ్గుతోందని అందులో తెలిపింది. ప్రస్తుతం ఆయన్ను ప్రత్యేక వైద్యుల బృందం పరిశీలనలో ఉంచినట్లు హెల్త్ బులెటిన్ లో తెలిపారు.

తుంటి మార్పిడి శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్ ప్రత్యేక వైద్యుల పరిశీలనలో నడుస్తున్నారని కూడా యశోద ఆస్పత్రి హెల్త్ బులెటిన్ లో పేర్కొన్నారు. అలాగే కేసీఆర్ వేగంగా కోలుకునేందుకు వీలుగా ఆయనకు ప్రత్యేక మెడికేషన్ అందిస్తున్నట్లు కూడా తెలిపారు.

ఆయన చేయాల్సిన ఎక్సర్ సైజుల షెడ్యూల్ కూడా ఇచ్చామన్నారు.

ప్రస్తుతం కేసీఆర్ కోలుకుంటున్న తీరుపై ఆయనకు సర్జరీ నిర్వహించిన డాక్టర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు హెల్త్ బులెటిన్‌లో తెలిపారు.



# మోడీ ధాటికి ఎవరూ నిలవలేరు




- విపక్షాలపై భాజపా వీడియో బౌన్సర్
- ఇటీవల మూడు రాష్ట్రాల్లో భాజపా విజయం
- మోడీ హవా తగ్గలేదంటున్న కమలనాథులు

డిల్లీ: ఇటీవల వెల్లడైన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడుచోట్ల భాజపా( విజయం సాధించి.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉంది. గతంలో కాంగ్రెస్ గెలుపొందిన ఈ రాష్ట్రాలను హస్తగతం చేసుకోవడంతో ప్రధాని మోదీ( నాయకత్వంపై కమలం పార్టీ ప్రశంసలు కురిపిస్తోంది. మోదీ ధాటికి ఎవరూ నిలవలేరంటూ ట్విటర్లో ఓ వీడియో విడుదల చేసింది.

మోదీ ఒక ఫైటర్ అంటూ ఆ వీడియో మొదలవుతుంది. మమ్మల్ని(భాజపా) నాశనం చేయాలంటే మీరు(ప్రతిపక్షాలు) మంచివారై ఉండాలి. మమ్మల్ని అందుకోవాలంటే.. దూసుకురావాలి. మమ్మల్ని ఓడించాలనే ఆలోచనే ఒక జోక్. అందుకోసం మీరు అసాధారణంగా ఉండాలి. మమ్మల్ని పక్కన పెట్టాలనుకోవడం ఒక పిచ్చితనం. భారత్కు హానికలిగించాలని మీకు యోచన వస్తేనే.. మోదీని ఢీ కొనాల్సి ఉంటుంది అని అర్థం వచ్చేలా ఆ వీడియోను రూపొందించారు. దానిలో కాంగ్రెస్ అగ్రనేతలు కనిపించారు. ఆ విపక్ష నేతలకు కౌంటర్ ఇస్తూ.. వారందరినీ గద్దె దించడానికి ఒక వ్యక్తి సరిపోతారు అని ఆ పోస్టుకు ఒక వ్యాఖ్యను జోడించింది.

ఆ వీడియోలో ఈ మధ్య కాలంలో మోదీ పాల్గొన్న ఎన్నికల ప్రచారాలు, ఉత్తరాఖండ్ ట్రిప్, తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన దృశ్యాలు పొందుపరిచారు. ఇటీవల మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్లో భాజపా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఛత్తీస్గఢ్, రాజస్థాన్లో కాంగ్రెస్ను ఓడించిన కమలం పార్టీ.. మధ్యప్రదేశ్లో వరుసగా మరోసారి అధికారంలోకి వచ్చింది.

# సునామీ ముప్పులో అమెరికన్లు




వాషింగ్టన్... వేల సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయిన ఫాల్టైన్ అది. భూమిలోపల 72 కిలోమీటర్ల మేర విస్తరించిన ఆ లైన్ ఇప్పుడు అమెరికా, కెనడా వాసులను బెంబేలెత్తిస్తోంది. పది లక్షల మందికిపైగా అమెరికన్లకు సునామీ ముప్పు తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దాని వల్ల అటు కెనడాలోనూ భారీ భూకంపం సంభవించే ప్రమాదం ఉంది.

కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఈ ఫాల్ట్ లైన్ వెలుగులోకి వచ్చింది. దాంతో వచ్చే భారీ భూకంపం ప్రభావం వల్ల జార్జియా బేసిన్లో సునామీకి అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇటు వాషింగ్టన్తో పాటు అటు బ్రిటిష్ కొలంబియాను కూడా ఆ సునామీ కకావికలం చేసే అవకాశం ఉంది. ఫ్రాన్స్‌ని గ్రెనోబుల్ ఆల్ప్స్ యూనివర్సిటీ పరిశోధకులు ఆ ఫాల్టైన్ను గుర్తించగలిగారు.

వేల సంవత్సరాల క్రితమే ఆ ప్రాంతంలో రెండు భారీ ఫలకాలు ఒకదానినొకటి రాపిడికి గురి కావడంతో భారీ భూకంపం సంభవించి ఉండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. తాజా ఫాల్టైన్ మాత్రమే కాకుండా ఎన్నో ఫాల్టైన్స్కు పసిఫిక్ ఆగ్నేయ ప్రాంతం కేంద్రం. కొత్తగా కనుగొన్న ఫాల్టైన్కు ఎక్స్ఈఎల్ఎఫ్ అని పేరు పెట్టారు. ఇది డిప్-స్లిప్ ఫాల్ట్ కేటగిరీలోకి వస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ రకం ఫాల్ట్లో రాతి ఫలకాలు పైకి, కిందకు కదులుతుంటాయి. ఈ నిట్టనిలువు కదలిక వల్ల జార్జియా బేసిన్లో సునామీ వచ్చే అవకాశాలు పెరుగుతాయని అంచనా.

భూమి పైపొరల్లో 16 ప్రధాన ఫలకాలు ఉన్నాయి. రెండు ఫలకాలు కలిసే చోటును ఫాల్ట్ అని పిలుస్తారు. ఇవి వేర్వేరు దిశల్లో కదులుతుంటాయి. సాధారణంగా ఆ కదలిక కూడా చాలా నెమ్మదిగా ఉంటుంది. అయితే ఒక్కోసారి రెండు ఫలకాల్లో ఒకటి వేగంగా కదలడం లేదా కిందకు ఒరగడంతో భారీ శక్తి వెలువడుతుంది. ఫలితంగా భూకంపాలు సంభవిస్తుంటాయి.

అయితే అన్ని ఫాల్టైన్స్లో భూకంపాలు వస్తాయన్న నిబంధన ఏదీ లేదు. చాలా ఫాల్టలో అసలు భూకంపాలే రావు. కానీ చిన్న చిన్న ప్రకంపనలు వస్తుంటాయి. పసిఫిక్ మహాసముద్రంలో 80% భూకంపాలు రింగ్ ఆఫ్ ఫైర్ అనే ప్రాంతంలోనే సంభవిస్తుంటాయి. ఇక్కడ పసిఫిక్ ఫలకం అంచులు మిగతా ఫలకాలతో రాపిడికి గురవుతూ ఉంటాయి. భూకంపాల్లో ఎక్కువ భాగం టెక్టానిక్ ప్లేట్ల బౌండరీల్లోనే వస్తుంటాయి.

ఎక్స్ఈఎల్ఎఫ్ ఫాల్టైన్ వద్ద రెండు ఫలకాల్లో ఒకటి పైకి కదులుతోంది. దీని వల్ల హారో స్ట్రెయిట్లోని సముద్రగర్భం పైకి ఉబికితే.. దానిని ఆవరించి ఉన్న నీరంతా ఎగసి జార్జియా బేసిన్ చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తుతుంది. సముద్రగర్భం కొన్ని మీటర్ల మేర పైకి తన్నుకు వచ్చినా చాలు.. ఆ వేగం కారణంగా వేల క్యూబిక్ కిలోమీటర్ల నీరు పైకి ఎగసి పరిసరాలను అలల రూపంలో ముంచెత్తేస్తాయి. భూకంప కేంద్రం నుంచి సునామీ అలలు అన్ని దిక్కులకూ విస్తరిస్తాయని పరిశోధకులు వివరిస్తున్నారు.

జార్జియా బేసిన్ పరిధిలో బెల్లింగ్హామ్, సియాటెల్, టకోమా, ఒలింపియా వంటి అమెరికా నగరాలు, కెనడాలోని వాంకూవర్, విక్టోరియా, విజలర్ నగరాలు ఉన్నాయి. ఎక్స్ఈఎల్ఎఫ్ ఫాల్టైన్ వల్ల గత 12 వేల సంవత్సరాల్లో భూకంపం వచ్చి ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. అంత తీవ్రతతోనే మరోసారి భూకంపం వచ్చే అవకాశాలు ఉన్నాయని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. ఆ ప్రాచీన భూకంపం రిక్టర్ స్కేల్పై 6.1 నుంచి 7.6 తీవ్రతతో ఆ ప్రాంతాన్ని కుదిపేసి ఉంటుందని రిసెర్చర్లు లెక్కించి చెప్పారు.

# దూకుడు పెంచిన రేవంత్ రెడ్డి



- లూప్ లైన్‌లో ఉన్న అధికారులకు కీలక పదవులు
- తెలంగాణ స్థానికత ఉన్నవారికి ప్రాధాన్యత
- ఇప్పటికే సీఎంఓ మున్సిపల్ సెక్రటరీగా శేషాద్రి, నిఘా విభాగం అధిపతిగా శివధర్ రెడ్డిల నియామకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ప్రమాణ స్వీకారం చేసిన సమయం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. పరిపాలనలో తనదైన శైలిని చూపించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే తన కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రిని, తెలంగాణ ఇంటిలిజెన్స్ చీఫ్ గా శివధర్ రెడ్డిని నియమించారు. భవిష్యత్తులో మరికొన్ని నియామకాలు చేపట్టడంద్వారా తన టీంను సిద్ధం చేసుకుంటున్నారు.అనుభవజ్ఞులైన అధికారులకు ప్రభుత్వంలో పెద్దపీట వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎవరినైతే లూప్ లైన్ లో ఉంచిందో వారికి పెద్దపీట వేసే అవకాశం కనపడుతోంది. ఎల్బీ స్టేడియంలో రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా లూప్ లైన్ లో ఉన్న అధికారులకు వివిపి స్థాయిలో గౌరవం లభించింది. దీనిప్రకారం చూసినా వారికి మంచి ప్రాధాన్యమున్నవే దక్కనున్నాయని అర్థమవుతోంది. కొంతమందిని సీఎం కార్యాలయంలో నియమించే అవకాశం ఉంది. తెలంగాణ స్థానికత ఉన్న అధికారులకు అమితమైన ప్రాధాన్యం దక్కనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాష్ట్ర వాణిజ్య పనులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సునీల్ శర్మకు కీలక పోస్టు దక్కే అవకాశం కనిపిస్తోంది. ఈయన మాజీ రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ మనవడు. మంత్రి శ్రీధర్ బాబు సతీమణి, ప్రస్తుతం యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్ కు కీలక పోస్టు దక్కుతుందంటున్నారు. బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశం, వాటర్ బోర్డు ఎండి దాన కిషోర్, సీఎంవో కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఆర్థిక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం డైరెక్టర్ శశాంక్ గోయల్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వచ్చని తెలుస్తోంది. వీరందరి నియామకాలు పూర్తయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు ఉండనున్నాయంటున్నారు.

# కెసిఆర్ త్వరగా కోలుకోవాలి



- కేటీఆర్‌కు లేఖ రాసిన రామోజీ రావు
- రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారంటూ పేర్కొన్న రామోజీ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. ఇంట్లో జారిపడటం వల్ల ఆయన తుంటి ఎముక చిట్లింది. దీనికి శస్త్ర చికిత్స అవసరమైంది. యశోద ఆసుపత్రి డాక్టర్లు ఆయనకు చికిత్స నిర్వహించారు.ఈ సర్జరీ విజయవంతమైంది. ఆసుపత్రిలో వాకర్ సహాయంతో నడవగలుగుతున్నారు. పూర్తిగా కోలుకోవడానికి కనీసం ఆరు నుంచి ఎనిమిది వారాల సమయం పడుతుందని డాక్టర్లు వెల్లడించారు. తండ్రి ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో కేటీఆర్ శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయలేదు. మరో రోజున స్పీకర్ ఆయనతో ప్రమాణం చేయిస్తారు.కేసీఆర్ ఆరోగ్యం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా పలువురు నాయకులు కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. వేగంగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. భారత్ రాష్ట్ర సమితి నాయకులు చాలాచోట్ల ప్రత్యేక పూజలూ చేస్తోన్నారు.కేసీఆర్ గాయపడటం పట్ల తాజాగా మార్గదర్శి చిట్ ఫండ్స్, ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తనయుడు, మాజీ మంత్రి కేటీఆర్కు లేఖ రాశారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.కేసీఆర్ ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడ్డారని తెలిసి బాధ పడ్డానని, దీన్ని పంచుకోకుండా ఉండలేకపోతున్నానని రామోజీ రావు అన్నారు. తుంటి మార్పిడి కోసం జరిగిన శస్త్ర చికిత్స విజయవంతం అయిందని తెలిసి సంతోషిస్తోన్నానని రామోజీ రావు చెప్పారు. వ్యక్తిగత, రాజకీయ జీవితంలో ఎదురైన ఎన్నో ఆటుపోట్లను కేసీఆర్ ధైర్యంగా ఎదుర్కొన్నారని, ఈ సవాలును కూడా అవలీలగా అధిగమిస్తారని అన్నారు. కొన్ని వారాల పాటు విశ్రాంతి అనివార్యమే అయినప్పటికీ,ఆ తరువాత వెంటనే కోలుకొని ప్రజాసేవకు కేసీఆర్ రెట్టించిన ఉత్సాహంతో పునరంకితమౌతారని తాను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని రామోజీ రావు పేర్కొన్నారు.

# ముగ్గురు ఎమ్మెల్సీల రాజీనామా




- శాసనసభకు ఎన్నికైన టిఆర్ఎస్ నేతలు
- రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి కడియం శ్రీహరి రాజీనామాలు ఆమోదం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. తెలంగాణలో కొత్త శాసనసభ కొలువు తీరింది. ఇదే సమయంలో సీనియర్లను కాదని ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ను ఎంపిక చేయటం పైన బీజేపీ కొత్త ఆరోపణలు చేస్తోంది. రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదిరిందని ఆరోపిస్తోంది. అసెంబ్లీలో కాంగ్రెస్ మెజార్టీలో ఉండగా,మండలి లో బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముగ్గురు రాజీనామా చేసారు.బీఆర్ఎస్ నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డి తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసారు. తాజాగా జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కారణంగా తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ ఛాంబర్లో కలిసి తమ రాజీనామా లేఖలను అందజేశారు. రాజీనామాలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో అధికారం దక్కించుకోవటానికి కావాల్సిన మెజార్టీ కంటే నాలుగు స్థానాలను కాంగ్రెస్ ఎక్కువగా గెలుచుకుంది. కానీ, మండలిలో మాత్రం 28 మంది టీఆర్ఎస్ పార్టీ వారే ఉన్నారు. ఎంఐఎం నుంచి ఇద్దరు, బీజేపీ నుంచి ఒక్కరు, ఉపాధ్యాయ సంఘాల నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు.తాజాగా ఎమ్మెల్యేలుగా గెలిచిన ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రాజీనామా చేసారు. వీరిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలైన కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డి , పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి స్థానిక సంస్థల కోటా సభ్యుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి సైతం రాజీనామా చేసారు. దీంతో, నాలుగు స్థానాలు ఖాళీలు అయ్యాయి. ఈ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్సీల రాజీనామాలతో ఉప ఎన్నికలు వస్తే తప్ప 2025 వరకు ఇతర ఎమ్మెల్సీలు ఖాళీ అయ్యే అవకాశం కూడా లేదు. కానీ రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు మాత్రం ఖాళీగా ఉన్నాయి. మండలిలో సంఖ్యా బలం పెంచుకోవటానికి ఖాళీల భర్తీ పైన సీఎం రేవంత్ ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది.తాజా ఎన్నికల్లో ఓడిన ఇద్దరు నేతలతో పాటుగా సీట్లు ఇవ్వలేకపోయిన మరో ఇద్దరిని ఎమ్మెల్సీలు చేయాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. రేవంతడ్డికి సన్నిహితుడైన మాజీ మంత్రి షబ్బీర్ అలీ, అద్దంకి దయాకర్ని ఎమ్మెల్సీగా చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. 2014లో బీఆర్ఎస్ గెలిచన సమయంలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కొనసాగింది. కానీ, తరువాతి పరిణామాల్లో మెజార్టీ ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది చూడాలి. దీంతో.. మండలిలో పూర్తి ఆధిపత్యం దక్కాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ పార్టీని ఏకపక్షంగా గెలిపించుకుంటే సాధ్యం అయ్యే అవకాశం ఉంది.

## వాదించడం ఆపి.. వినడం నేర్చుకోండి

- పరిణతి మనలో వచ్చినప్పుడే కొత్త విషయాలని అర్థం చేసుకునే అవకాశం
- సుప్రీం చీఫ్ జస్టిస్ డి.వై చంద్రచూడ్



న్యూఢిల్లీ ఎదుటివారి మాటలను పట్టించుకోకుండా.. తన వాదనని మాత్రమే వినిపించడమనేది మన సమాజంలో ఒక ప్రధాన సమస్యగా మారిందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ అన్నారు. ఎదుటివారి మాటలను.. వారి సూచనలను గమనించే పరిణతి మనలో వచ్చినప్పుడే.. చుట్టూ ఉన్న ప్రపంచంలో కొత్త విషయాలని అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వినయం, ధైర్యం, చిత్తశుద్ధిని సహచరులుగా మన జీవిత ప్రయాణంలో చేసుకోవాలి అని ఆయన సూచించారు.పుణెలో ఉన్న సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన విలువలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై ప్రసంగించారు. మన మాటే నెగ్గాలన్న మనస్తత్వంతో వాదించడం పక్కనపెట్టి.. ఎదుటివారి మాటను కూడా విని అర్థం చేసుకునే పరిణతిని ప్రతి ఒక్కరూ సాధించాలన్నారు. ప్రశ్నించేందుకు ఈతరం యువత భయపడటం లేదని సీజేఐ అన్నారు. ఇటీవల ఒక బాలిక తన ప్రాంతంలోని రోడ్ల దుస్థితి గురించి చెబుతూ ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసిందని చెప్పారు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్నవారు, మానవత్వంతో ప్రవర్తించేవారు మాత్రమే నిజమైన బలవంతులని వ్యాఖ్యానించారు.

## గాజాపై ఐరాస భద్రతా మండలి తీర్మానం

- కాల్పుల విరమణ తక్షణం జరగాలన్న డిమాండ్
- ఓటింగ్‌లో పాల్గొన్న 13 దేశాలు
- ఓటింగ్‌కు దూరం జరిగిన బ్రిటన్
- వీటో పవర్ వాడి అడ్డుకున్న అగ్రరాజ్యం అమెరికా



న్యూయార్క్: ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజా )లో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐరాస భద్రతా మండలి డిమాండ్ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్ను ఉపయోగించింది.గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారుటింగ్కు. బ్రిటన్ ఓ దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యూఎన్ ఛార్టర్లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉన్నాయి.అమెరికా , ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతి, భద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే.. హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది. శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్కు విశ్వాసం లేదు అని అన్నారు.ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్ చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులుబాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.

### అసెంబ్లీలో ఆది శ్రీనివాస్ వితరణ

## ఎమ్మెల్యే లందరికీ లడ్డూల పంపిణీ

### ప్రభుత్వానికి, పార్టీకి రాజన్న ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తరఫున వేములవాడ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి సంచలన విజయం సాధించిన ఆది శ్రీనివాస్ శనివారం అసెంబ్లీకి వచ్చి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన వేములవాడ రాజన్న దేవస్థానం నుంచి మొత్తం 150 లడ్డూలను తీసుకువచ్చారు. అసెంబ్లీ కి వచ్చిన శాసనసభ్యులకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. అభివృద్ధి , సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం కచ్చితంగా దూసుకుపోతున్నారటంలో దూసుకు పోతుంది అనడంలో సందేహం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించడం ఈ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి గిఫ్ట్ అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు తమ పార్టీకి మరియు ప్రభుత్వానికి ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా జన్మదినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, మంత్రులందరికి కూడా శుభాకాంక్షలు, అభినందనల ను ఆది శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఆది శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మరియు యాదగిరిగుట్ట మున్నూరు కావు సత్రం, కళ్యాణ మండపం ఫౌండర్ ట్రస్ట్ పలుగుల శ్రీనివాస్ అసెంబ్లీ వద్ద అభినందనలు తెలియజేశారు.

# ఎంపీ భవంతికి వాస్తు దోషం ఉందని రోడ్డును మూసేస్తారా?



**జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శలు**

విశాఖపట్నం: విశాఖ వైకాపా ఎంపీ నిర్మిస్తోన్న రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకి వాస్తుదోషం ఉందని ప్రజలు నడిచే దారిని మూసేయడం దుర్మార్గమైన చర్య అని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. విశాఖలో టైకూన్ కూడలిని మూసేసి మరీ ప్రజాప్రతినిధి భవనానికి అధికారులు సహకరించడం ఘోర తప్పిదమన్నారు. ప్రజా సమస్యపై శాంతియుతంగా నిరసన తెలువుతున్న జనసేన నాయకులను పోలీసులు అడ్డగోలుగా రోడ్డుపై ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం పైశాచిక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని టైకూన్ జంక్షన్‌లో వైకాపా ఎంపీ నిర్మిస్తున్న అతిపెద్ద భవంతికి వాస్తు దోషం పేరిట అక్కడున్న ప్రధాన మార్గాన్ని మూసివేయడం పట్ల శనివారం విశాఖ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు టైకూన్ జంక్షన్‌లో నిరసన తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలువుతున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. జనసేన నాయకులు, వీర మహిళల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్న నాదెండ్ల మనోహర్ స్పందించారు. త్రీటౌన్ స్టేషన్‌కు స్వయంగా వెళ్లి అక్కడ పోలీసు అధికారులతో మాట్లాడారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# నీటి విలువ తెలియని సీఎం జగన్

**● ప్రాజెక్టుల గేట్ల నిర్వహణ చెయ్యలేని అసమర్థ ప్రభుత్వం ఇది ● ప్రభుత్వ చేతకానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారు ● ఒక్కరోజులో రాష్ట్రంలో నలుగురు రైతుల ఆత్మహత్యలు : చంద్రబాబు నాయుడు ● బ్రాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చెరుకూరు గ్రామంలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన**

ఎర్చూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ చేతగానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చెరుకూరులో తుఫాన్ తో దెబ్బతిన్న పంటపొలాలు చంద్రబాబు నాయుడు పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తుఫాన్ ను ఎవరూ కంట్రోల్ చేయలేరు, కానీ తుపాన్ తో జరిగే నష్టాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వానిదే. హుదుద్ తుఫాన్ సమయంలో వారం రోజుల పాటు బస్సులోనే ఉండి పరిస్థితి మళ్లీ సాధారణ స్థితికి వచ్చే వరకు అక్కడే ఉన్నా. నేడు మీ పంటలు మునగటానికి కారణం ఎవరు? ఈ చేతకాని ముఖ్యమంత్రి కాదా? నాలుగున్నరేళ్ల నుంచి ఎక్కడైనా పంట కాలువల్లో పూడిక తీశారా? డ్రెయిన్లు శుభ్రం చేశారా? ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. కనీసం గోతాలు కూడా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం ఇది. నేనొస్తున్నాని తెలిసే జగన్ బయటకొచ్చి గాల్లో తిరిగి తాడేపల్లికి వెళ్లాడు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రికి బాధ్యత లేదా? ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని సీఎంకు రైతుల భాధలు ఏం తెలుసు? నిన్న ఒక్క రోజునే రాష్ట్రంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి కారణం జగన్ రెడ్డి కాదా? ఈ సీఎంకి నీటి విలువ తెలియదు. పోలవరం పూర్తి చేసి ఆ నీళ్ళు కృాఎష్ణా డెల్టాకు తీసుకురావాలి. ఇది పూర్తయితే నీటి సమస్య ఉండదు. టీడీపీ హయాంలో పట్టిసీమ నిర్మించి జూలైలోనే నీళ్లిచ్చి పంట పొలాల్ని సస్యశ్యామలం చేశాం. నాలుగున్నరేళ్ల నుంచి పట్టిసీమ నీళ్లు మీకొచ్చాయా? జగన్ రెడ్డి పట్టిసీమను నేను నిర్మించాన్న కారణంతోనే దాని నుంచి నీళ్లు ఇవ్వలేదు. నిన్న గుండ్లకమ్మ 2 వ గేటు గొట్టుకుపోయింది, దానికి కారణం నేనని సిగ్గలేకుండా వైసీపీ మాట్లాడుతోంది. పులిచింతల గేటు, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది, దానికి కారణం ఎవరు? గుండ్లకమ్మలో గతేడాది 3 వ గేటు కొట్టుకుపోయింది, ఇంతవరకు ఎందుకు రిపేర్ చేయలేదని అడిగితే రిపేర్ చేయటడానిక ఎవరూ రావటం లేదని చెప్పటం సిగ్గుచేటు. రూ. 7 కోట్లు ఖర్చు చేసి గేట్లు రిపేర్ చేయలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడతాడా? గేటు గొట్టుకుపోవటంతో 2 టీఎంసీల నీరు వృాఎధాగా పోయింది. వీళ్లకు ఇసుకపై ఉన్న ప్రేమ రైతులపై లేదు. మీరు బాధల్లో ఉంటే ముఖ్యమంత్రి, మంత్రులకు బాధ్యత లేదా? మీ దగ్గరికి ఎందుకు రాలేదు? రైతుల బాధలు పట్టించుకోని వీళ్లను దేవుడు క్షమిస్తాడా? నష్టపరిహారం నాడు ఎకరా వరికి రూ. 10 వేలు ఉంటే మేం రూ. 20 వేలకు పెంచాం. నేడు 15 వేలకు తగ్గించారు. పొగాకుకు అనుమతి లేదని ఆపేశారు. మద్యానికి, ఇసుకకు అనుమతి ఉందా? ప్రత్యామ్నాయ పంట చూపించి పొగాకు వద్దనాలి. నాడు పొగాకు రూ. 15 వేల నష్టపరిహారం ఇచ్చాం. గోడౌన్లలో ఉన్న శనగలు సహాయం చేశాం. ఈ తఫాన్ కి శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రైతులంతా నాశనం అయ్యారు. విపత్తుల సమయంలో నాయకుడనే వాడు ప్రజల్లో ఉండాలి, కానీ జగన్ రెడ్డి మోసం చేయటంలో దిట్ట, ఎన్నికల ముందు ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. నేరాలు చేయటంలో జగన్ రెడ్డికి అలవాటు, ఆయన మాదిరిగా నేరాలు చేసే వ్యక్తిని పర్చూరు వైసీపీ ఇన్ చార్జ్ గా నియమించారు. అప్పులు ఎక్కువగా ఉన్న రైతుల్లో దేశంలోనే ఏపీ 1 స్ధానం, కౌలు రైతుల ఆత్మహత్యలో ఏపీ 2 వ స్ధానంలో ఉంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపోయారు. జగన్రెడ్డి రూ. 11 లక్షల కోట్ల అప్పులు చేశాడు, అన్ని వ్యవస్థలను విచ్ఛిన్నం చేశారు. 5 ఏళ్ల నుంచి ఏమైనా మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? యువతకు ఉపాధి లేదు, రైతులకు సాయం లేదు, కాంట్రాక్టులకు బిల్లులు లేవు. ఎన్ని చెప్పినా ముఖ్యమంత్రికి సిగ్గూ, ఎగ్గూ లేదు. మీ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మీకు న్యాయం చేస్తాం. ప్రభుత్వం స్పందించకుంటే మరో 3 నెలల్లో టీడీపీ - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. మీ అందరికీ తప్పకుండా న్యాయం చేస్తాం. రేవు ఎన్నికల్లో గెలవాల్సింది వ్యక్తులు కాదు, రాష్ట్రం గెలవాలి. మీ పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రం కోసం ఆలోచించండి. అరాచకం రాజ్యమేలుతుంటే అందరం ఏకమవ్వాలి, రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. నేను రాజకీయ పోరాటం చేస్తా తప్ప బూతులు మాట్లాడను హుందాగా ఉంటా. మీ కోసం ఎలాంటి త్యాగాలకైనా నేను సిద్ధం. రాబోయే 5 ఏళ్లు ఏం చేస్తానో మీకు చెప్తా. మీ అందరి ఆలోచనలు తీసుకుని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రణాళిక రూపొందిచి ముందుకెళ్తాం. పర్చూరు నియోజకవర్గంలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేశారు, 90 శాతం నష్టం జరిగింది. పొగాకు పంటకు ఎకరా రూ. 50 వేలు, శనగకు రూ. 30 వేలు, పత్తికి రూ. 50 వేలు ఖర్చు చేసి రైతులు నష్టపోయారు. పత్తికి, పొగాకు ఈ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదంటా. 'వరికి హెక్టారుకు రూ.30వేలు, ఆక్వాకు రూ.50వేలు, మరణించిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు సాయం అందించాలి. ఇల్లు కోల్పోతే రూ. లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. దెబ్బతిన్న ఇంటికి రూ.20 వేలు, పశువుల . షెడ్డుకు రూ. 20వేలు, అరటికి రూ.40వేలు, పత్తికి రూ. 25వేలు, మిరపకు రూ.50వేలు, వేరుసెనగకు రూ.25 వేలు, మొక్కజొన్నకు రూ.15 వేలు, వీధి వ్యాపారులకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలి. 5 ఏళ్లలో మీలో ఎవరికైనా భీమా అందిందా? కేవలం 16 మంది రైతులకే ఒక ఎకరాలకు ఫసల్ భీమా కట్టారు. ఇంతవరకు ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగిందో ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవు. తుఫాన్ నష్టంపై అధ్యయనానికి కేంద్ర బృాఎందాన్ని ఎందుకు పిలవలేదు? ఇతను సాయం చేయడు, బయట వాళ్లను సాయం చేయనివ్వడు. ప్రజలు సర్వానాశనం చేయడానికే ఈ ముఖ్యమంత్రి ఉన్నాడు. తుఫాన్ నష్టంపై కేంద్రానికి లేఖ రాస్తా. అహంకారంతోనే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. టీడీపీ హయాంలో నల్లమల డ్రెయిన్ కి రూ. 170 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం, కానీ నేడు పనులు నిలిపేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది. గుంటూరు ఛానల్ విస్తరణకు రూ. 270 కోట్లు ఇచ్చాం, దాన్నీ కూడా జగన్ రెడ్డి ఆపేశారు. సాకి వాగు నిర్వహణతో మీకు ముంపు లేకుండా చేస్తాం. రైతన్నలు అధైర్యపడి అఘాయిత్యాలు చేసుకోవద్దు ధైర్యంగా ఉండండి టీడీపీ జనసేన అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామి చంద్రబాబు నాయుడు భరోసానిచ్చారు.





## శ్రీవారి సేవలో శ్రీ పేజావర్ మఠం పీఠాధిపతి



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం ఉడిపి శ్రీ పెజావర్ మఠం పీఠాధిపతి శ్రీ విశ్వేశ ప్రసన్న తీర్ధ స్వామీజీ శనివారం దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం వద్ద స్వామీజీకి ఆలయ మర్యాదలతో ఇస్తే కపాల్ తో ఆలయ అర్చకులు, డిప్యూటీవో లోకనాథం లు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేపట్టారు . దర్శనం అనంతరం స్వామీజీకి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

## నాణ్యంగా శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ

తిరుమల మేజర్ న్యూస్ : శ్రీవారి లడ్డు, వడ ప్రసాదాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా దిట్టం (లడ్డూ, వడ) ప్రసాదాలు తయారు చేస్తున్నామని శ్రీవారి ఆలయ పోటులో పనిచేస్తున్న శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. ఇటీవల డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో లడ్డూ నాణ్యతకు సంబంధించి పలువురు భక్తులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని టీటీడీ అధికారులు పోటు సిబ్బందితో తిరుమల వైభవోత్సవ మండపంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటులో పనిచేస్తున్న పలువురు శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు మాట్లాడుతూ తాము కొన్ని తరాలుగా పారంపర్యంగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి, శనగపిండి, చక్కెర ఎండు ద్రాక్ష, బాదం తదితర అన్ని దినుసులను దిట్టం ప్రకారం టీటీడీ అధికారులు అందిస్తున్నారని, వీటిని వినియోగించి నాణ్యంగా లడ్డూ ప్రసాదం తయారు చేస్తున్నామని వివరించారు. ఈ మేరకు లడ్డూ నాణ్యత తగ్గే అవకాశం లేదని చెప్పారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పోటు పేష్కార్ శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని బెట్టింగ్ పెట్టా !



అమరావతి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీఎంజగన్ మోహన్ రెడ్డికి తమపై అభిమానం ఉండాలి కదా అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా జగన్ తమను నిరాదరిస్తున్నట్లుగా ఆయన సందేశం పంపినట్లయింది. ఒంగోలులో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలవాలని మా అబ్బాయి కోరుకున్నాడని.. తెలంగాణ అంతా తిరిగి బీఆర్ఎస్ గెలుస్తుందని చెప్పాడన్నారు. అయితే తాను మాత్రం కాంగ్రెస్ గెలుస్తుందని 50 లక్షల రూపాయలు బెట్టింగ్ కాశానన్నారు. కానీ తన కుమారుడు ఫీలవుతాడని.. ఆ బెట్టింగ్ ను వెనక్కి తీసుకున్నాన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలిస్తే ఏపీలోనూ జగన్ గెలుస్తాడని తన కుమారుడు అనుకున్నాడని బాలినేని చెప్పుకొచ్చారు. ఏపీలో వైసీపీ రావాలని తన కుమారుడు కోరుకుంటున్నాడని అభిమానమని చెప్పుకొచ్చారు. అయితే జగన్ కూ తమపైఅభిమానం ఉండాలన్నట్లుగా మట్లాడారు. తనకు టిక్కెట్ ఇవ్వరని జిల్లాలో వేరే చోట టిక్కెట్ ఇస్తారని జరుగుతున్న ప్రచారాన్ని కూడా ఖండించారు. తాను ఒంగోలులో తప్ప మరెక్కడా పోటీ చేయబోనన్నారు. పాతిక వేల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇస్తేనే పోటీ చేస్తానని జగన్ రెడ్డికి చెప్పానని బాలినేని చెప్పుకొస్తున్నారు. అవినీతిపైనా బాలినేని శ్రీనివాసరెడ్డి విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. తాను నీతి మంతుడినని చెప్పడం లేదన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎవరైనా డబ్బులిస్తే తీసుకున్ననని చెప్పారు. అయితే తాను వెయ్యి కోట్లు సంపాదించానని గిట్టని వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బాలినేని ఇటీవలి కాలంలో ఎన్నో సార్లు జగన్ మోహన్ రెడ్డి తీరుపై అసంతృాఎప్తి వ్యక్తం చేశారు. ఆయన అసంతృాఎప్తికి గురయినప్పుడల్లా జగన్ మోహన్ రెడ్డి పిలిచి మాట్లాడారు కానీ.. సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. దీంతో బాలినేని తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇప్పుడు తమపై జగన్ కు అభిమానం లేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. ప్రస్తుత రాజకీయాలు చూస్తే తనకు ఇరిటేషన్ వస్తుందని బాలినేని చెబుతున్నారు. అంతేకాకుండా తనకు సంబంధం లేని వాటిని ఆపాదిస్తున్నారని బాలినేని పేర్కొన్నారు.రాజకీయాలంటేనే విరక్తి వుట్టిందని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందు సినిమాలు సినిమాలు తీయాలనే కోరిక ఉండేదని తెలిపారు.సినిమా ఫీల్డ్ లోకి అడుగుపెట్టి సినిమాలు తీస్తానని వెల్లడించారు. జగన్ అంటే తనకు ఎంతో ఇష్టమన్న బాలినేని ఆయన మరోసారి సీఎం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం కుల ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.

# బ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాల కృషి

విజయవాడ, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ గా వి అనంత రామకృాఎష్ణ ప్రసాద్ (అమ్మ ప్రసాద్) ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ గొల్లపూడి లో ఉన్న ఎండోమెంట్ భవనంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ గా వి. అనంత రామకృాఎష్ణ ప్రసాద్( అమ్మ ప్రసాద్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, పేరి కామేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగదేసి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ బోర్డు మెంబర్, పెద్దిపోగు కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సీఈఓ జి .నాగసాయి, బ్రాహ్మణ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఏ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ వి. అనంత రామకృాఎష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ సంస్థకే చైర్మన్ గా నన్ను నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృాఎష్ణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని కులాల వారికి అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయగలిగిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ అభివృాఎద్ధికి అధిక డిపాజిట్లు కస్టమర్ నుండి స్వీకరిస్తూ , బ్రాహ్మణ కులాల్లో వెనుకబడే వారికి వారి విద్య, వైద్య గృాఎహ రుణాలను మంజూరు చేస్తూ వాళ్ళ అభివృాఎద్ధికి కూడా అన్ని విధాల కృాఎషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్యలకు వాళ్లు విద్య పరిపూర్ణంగా పూర్తి చేసేందుకు విద్యార్థులు మా సొసైటీ ద్వారా విద్యా రుణాలు మంజూరు చేసే విధంగా భారతి విద్యా రుణం అనే పథకాన్ని ప్రవేశపెట్టి మా బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరఫున భారతి విద్యా రుణాన్ని అర్హులైన విద్యార్థులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. భారతి విద్యా రుణం అనే పథకం సంబంధించిన ఫైల్ పై చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొదటి సంతకం చేశానని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులను గుర్తించి బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో సభ్యులుగా చేర్పించి 75 వేల మంది సభ్యులు గల ఈ సంస్థని కనీసం రెండు లక్షల సభ్యులు అయ్యే విధంగా కృాఎషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే విధంగా అన్ని విధాల కృాఎషి చేస్తానని తెలిపారు. తాను చైర్మన్ గా ప్రమాణస్వీకారం మహోత్సవమునకు వచ్చి నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తెలంగాణ మంత్రులకు శాఖలు కేటాయింపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ నూతన అసెంబ్లీ మొదటి సమావేశాలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తన కేబినెట్ మంత్రులకు శాఖలను కేటాయించారు. మంత్రులకు శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు, తన ఎంపీ పదవికి రాజీనామా చేసేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి వచ్చారు. అక్కడ ముందుగా లోక్ సభకు వెళ్లి తన రాజీనామాను సమర్పించారు. దానిని స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. అనంతరం ఆయనకు సభ్యులు వీడ్కోలు పలికారు. తరువాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ మరో ముఖ్యనేత, ఎంపీ రాహుల్ గాంధీతో, అలాగే ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణు గోపాల్ తో సమావేశం అయ్యారు. వారితో సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. అనంతరం శాఖల కేటాయింపు అంశం కొలిక్కి వచ్చింది. తరువాత సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. తాజాగా మంత్రిత్వ శాఖల కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. అయితే హోం మంత్రిత్వ శాఖ, మున్సిపాలిటీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ లకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించనున్నారు.



సిఎం రేవంత్ రెడ్డి
హోంమున్సిపాలిటీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్



భట్టి విక్రమార్క
ఆర్థిక, ఇంధన శాఖ



దామోదర రాజనర్సింహ
వైద్య, ఆరోగ్య శాఖ



కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
రోడ్స్ అండ్ బిల్డింగ్స్



ఉత్తమ్ కుమార్ రెడ్డి
పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ



శ్రీధర్ బాబు
ఐటీ శాఖ, అసెంబ్లీ వ్యవహారాలు



జూపల్లి కృష్ణారావు
ఎక్సైజ్, పర్యాటక శాఖ



తుమ్మల నాగేశ్వర్ రావు
వ్యవసాయ, చేనేత శాఖ



దనసరి అనసుయ (సీతక్క)
పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
సమాచార శాఖ



కొండా సురేఖ
అటవీ, దేవాదాయ శాఖ



పొన్నం ప్రభాకర్
రవాణా శాఖ, బీసీ వెల్ఫేర్

## నిర్మలా సీతారామన్‌కు సమస్యల స్వాగతం



అమరావతి: నవోదయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు వినతి పత్రం సమర్పించారు. విజయవాడ రాయనపాడులో వికసిత్ సంకల్పయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్స్ ఫోరం తరవున కృాఎష్ణా జిల్లా వేలేరు నవోదయ స్కూల్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి నవోదయ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎస్ చంద్రశేఖర్ రావుతో పాటు పలువురు ఉపాధ్యాయలు తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించారు. 2004కు పూర్వం విధుల్లో ఉన్న ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ పరిధిలో ఉన్న ఫైల్ క్లియరెన్స్కు సహకరించాలని విన్నవించారు. తొలుత గన్నవరం ఎయిర్పోర్టులో హోంమంత్రి తానేటి వనిత నిర్మలా సీతారామన్కు ఆత్మీయ స్వాగతం పలికారు.

## రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం



విజయవాడ: రైతులను ఆదుకోవడంలో వైఎస్ జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విజయవాడ ఎంపీ కేశినేని నాని విమర్శించారు. విజయవాడలో రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను రాష్ట్ర రైతులను అతలాకుతలం చేసిందని చెప్పారు. అదే హుధూద్ తుపాను సమయంలో చంద్రబాబు అక్కడే ఉండి ప్రజలకు ధైర్యం చెప్పారని గుర్తు చేశారు. కానీ రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు. మిచౌంగ్ తుఫాను వల్ల అన్ని పంటలు, పూత మీద ఉన్న మామిడి కూడా దెబ్బతిందని తెలిపారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, వరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రతి ఎకరాపై రైతులు రూ.40 వేల నుంచి 50 వేలు నష్టపోయారని కేశినేని పేర్కొన్నారు.

# పిండం సినిమా మరో ఎత్తు

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు సాయికిరణ్ దైదా విలేఖర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు.



నల్గొండ జిల్లాలో ఒక ఘటన జరిగింది. అది మా నాయనమ్మ చెప్పడం వల్ల నాకు బాగా గుర్తుండిపోయింది. దాని చుట్టూ కథ అల్లుకొని, ఎలాంటి సినిమా తీస్తే బాగుం టుందని ఆలోచించాను. దీనిని హారర్ జానర్ లో చెప్తే బాగుంటుంది అనే ఆలోచనతో పిండం సినిమా మొదలు పెట్టాను. యదార్థ ఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకో వటం జరిగింది. ప్రేక్షకులు హారర్ జానర్ సినిమాలు చూడటానికి వచ్చేది భయపడటం కోసమే. ఆ హారర్ అనుభూతిని కలిగించి, భయం ఇవ్వాలి. ఇది నా మొదటి సినిమా కాబట్టి భారీ తారాగణం ఉండదు. కథ బలంగా ఉండాలి. దానిని దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్ ని ఎంతో శ్రద్ధతో రాసుకోవడం జరిగింది. హారర్ సినిమా కాబట్టి ప్రేక్షకులను భయపెట్టే సన్నివేశాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాను. సినిమా మొత్తం పూర్తయ్యాక, సినిమా చూసు కొని విజయం పట్ల మరింత నమ్మకం కలిగింది. అప్పుడే 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనే ట్యాగ్ లైన్ పెట్టి ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాము. పిండం అంటే రెండు అర్థాలు ఉన్నాయి. కడుపులో బిడ్డ పెరుగు తున్నప్పుడు పిండాకారం అంటారు. అలాగే ఒక మనిషి చనిపోయాక పెట్టేది కూడా పిండం అనే అంటాం. అసలు అది ఏంటి అనేది సినిమా చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే కథలో కోర్ పాయింట్ అదే. నేను కథ రాసుకున్నప్పుడే పిండం టైటిల్ అనుకున్నాం. ఇలాంటి నెగటివ్ టైటిల్ ఎందుకు, అసలే ఇండస్ట్రీలో సెంటిమెంట్స్ ఎక్కువ అని నా టీమ్ మెంబర్స్ కూడా పిండం టైటిల్ మార్చమన్నారు. అయితే ఒక మూఢ నమ్మకాన్ని పట్టుకొని, కథకి సరిగ్గా సరిపోయే టైటిల్ని కాదని వేరే టైటిల్ పెట్టడం నాకు కరెక్ట్ కాదు అనిపించింది. సినిమా చూశాక అందరూ అంటారు.. ఇదే ఈ సినిమాకి కరెక్ట్ టైటిల్ అని. భవిష్యత్ లో కూడా నేను ఏ సినిమా చేసినా కథకి సరిపోయే టైటిలే పెడతాను. ఇప్పటిదాకా తెలుగులో వచ్చిన హారర్ సినిమాలన్నీ ఒక ఎత్తు. మా పిండం సినిమా వాటికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఏదో భయపెట్టాలని ఒక హారర్ సీన్ పెట్టడం అలా ఉండదు. బలమైన కథ ఉంటుంది. స్క్రీన్ కి అతుక్కొని మరీ చూస్తారు. సినిమా అంత ఆసక్తికరంగా ఉంటుంది.


# ఘనంగా తండేల్ ముహూర్తం



యువ సామ్రాట్ నాగ చైతన్య అక్కినేని, దర్శకుడు చందూ మొండేటి గీతా ఆర్ట్స్ బ్యానర్పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించనున్న క్రేజీ ప్రాజెక్ట్ 'తండేల్' కోసం ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు. నాగ చైతన్య కు హయ్యస్ట్ బడ్జెట్ చిత్రమైన 'తండేల్' ఈరోజు గ్రాండ్ ముహూర్తం వేడుకను జరుపుకుంది. కింగ్ నాగార్జున, విక్టరీ వెంకటేష్, పలువురు సినీ ప్రముఖులు ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ముహూర్తం షాట్కు నాగార్జున కెమెరా స్విచాన్ చేయగా, వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్ట్ను దర్శకుడికి అందజేశారు. మూవీ గ్రాండ్ లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. మమ్మల్ని ఆశీర్వదించి ఎప్పుడూ ప్రోత్సహిస్తున్న ప్రేక్షకదేవుళ్ళకు నమస్కారం. ఈ ప్రయత్నం ఏడాదిన్నరగా మొదలుపెట్టాం. ఈ రోజు సినిమా ప్రారంభోత్సవం జరగడం చాలా ఆనందంగా వుంది. మా హీరో, దర్శకుడు ఎప్పుడు షూటింగ్ అనే కంగారు లేకుండా, ఈ కథని మనం అనుకున్న స్థాయిలో అద్భుతంగా చూపించాలనేదానిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ కథని ఒక వరల్డ్ లోకి తీసుకెళ్ళి చూపించాలి. ఆ వరల్డ్ క్రియేట్ చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. ఒక సినిమా హిట్ అయితే దర్శకుడికి చాలా అవకాశాలు వస్తాయి. కానీ ఎన్ని ఆఫర్లు వచ్చినా ఇచ్చిన కమిట్మెంట్ కోసం గీతా ఆర్ట్స్ లోనే సినిమా చేయాలని నిర్ణయించుకొని, ఈ కథకు నాగచైతన్య సరిపోతారని ఆయన్ని దగ్గరకి తీసుకెళ్ళినవుడు ఆయన ఎక్సయిట్ అయ్యారు. ఈ కథని భాను రియాజ్ కార్తిక్ మా వద్దకు తీసుకొచ్చారు, నిజంగా జరిగిన కథ ఇది. ఇలాంటి కథ గీతా ఆర్ట్స్ లో తీస్తే బావుటుందని వాసు దగ్గరకి తీసుకొచ్చారు. ప్రీప్రొడక్షన్ వర్క్ లో టీం అంతా కూర్చొని ప్రతి విషయాన్ని చర్చించుకున్నవుడు చాలా సంతోషంగా అనిపించింది. సినిమాని ఇలా తీయాలి కదా అనే తృప్తి వచ్చింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా వచ్చి టీంని అభినందించిన నాగార్జున గారు, వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు. నాగ చైతన్య ఈ చిత్రంలో మత్స్యకారునిగా నటించడానికి బీస్ట్ మోడ్కి మారారు. కండలు తిరిగి దేహం కోసం గత కొన్ని నెలలుగా చాలా హార్డ్ వర్క్ చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపిస్తారు.

# మాయావన్‌లలో ఆకాంక్ష రంజన్ కపూర్

హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఎకె ఎంటర్టైన్మెంట్స్లో చేస్తున్న మోస్ట్ అవైటెడ్ఊరు పేరు భైరవకోనతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఇప్పుడు ఎకె ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెం. 26 కోసం మళ్లీ ఎకె ఎంటర్టైన్మెంట్స్తో జతకట్టారు. ప్రాజెక్ట్జెడ్/మాయవన్ సంచలన విజయం తర్వాత సందీప్ కిషన్తో సివి కుమార్ ఈ ప్రాజెక్ట్కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రాజెక్ట్జెడ్/మాయవన్ వరల్డ్లో సెట్ చేయబడిన ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ దీనికి సీక్వెల్. ఈ చిత్రానికి మాయావన్ అని టైటిల్ పెట్టారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో రాంబబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ధర్మ ప్రొడక్షన్స్ మొదటి ఓటీటీ చిత్రం గిల్టీతో తన నటనను ప్రారంభించి, ఆ తర్వాత విమర్శకుల ప్రశంసలు పొందిన ఆంథాలజీ సిరీస్ రే, స్ట్రీమింగ్ సిరీస్ మోనికా ఓ మై డార్లింగ్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్.. ఈ చిత్రంలో సందీప్ కిషన్ కు జోడిగా నటిస్తున్నారు. పైన పేర్కొన్న ఓటీటీ కంటెంట్తో ఇప్పటికే తన నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ మాయావన్ తో వెండితెర ఎంట్రీ ఇస్తున్నారు. టాప్-క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్తో హై బడ్జెట్తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్విలన్తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా వుండబోతుంది . ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పనిచేస్తున్నారు.



# డంకీ కోసం యు.ఎ.ఇ లో స్పెషల్ సాంగ్

కింగ్ ఖాన్ షారూక్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజ్కుమార్ హిరాని కాంబినేషన్లో రూపొందిన చిత్రం డంకీ. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. అనౌన్స్మెంట్ రోజు నుంచి అంచనాలను పెంచుతున్న ఈ మూవీ నుంచి డంకీ డ్రాప్ 4 అంటూ ట్రైలర్ను విడుదల చేశారు మేకర్స్. దీంతో అంచనాలు నెక్స్ట్ రేంజ్కి చేరుకున్నాయి. డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాని అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుని



అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. ఈ ఎక్స్పెక్టేషన్స్ని మరింత పెంచేలా డంకీ సినిమా కోసం స్పెషల్ సాంగ్ను యు.ఎ.ఇలో చిత్రీకరించారంటున్నారు. మూవీ ప్రమోషన్స్ కోసం ఈ డాన్స్ నెంబర్ ను మేకర్స్ చిత్రీకరించారని విశ్వసనీయ వర్గాల సమాచారం.షారూక్, హిరాని కలిసి ఈ స్పెషల్ సాంగ్ ప్లాన్ వేశారు. దీని కోసం వారు మూడు రోజుల పాటు విలువైన సమయాన్ని కేటాయించారు. సుహానా సినిమా ప్రీమియర్ కోసం పాట చిత్రీకరణను పూర్తి చేసుకుని మంగళవారం రాత్ర తిరిగి ఇండియా వచ్చేస్తారు. పరిమితమైన క్రూ సాయంతో అబుదాబి సరిహద్దు ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. యు.ఎ.ఇలో షారూక్కి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడకు చేరుకున్నారు అని చిత్ర యూనిట్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.

# పుష్ప 2 సెట్లోకి శ్రీవల్లి



బాలీవుడ్ లో ర్ష్మిక మందన్న ఆరంగేట్రం ఆశించిన ఫలితాల్ని ఇవ్వలేదు. అమితాబ్ బచ్చన్.. సిద్ధార్థ్ మల్హోత్రా లాంటి స్టార్లతో సినిమాలు చేసినా అవేవీ హిట్లవ్వకపోవడం నిరాశపరిచింది. కానీ ఇప్పుడు రణబీర్ కపూర్తో తెలుగు దర్శకుడు సందీప్ వంగా యానిమల్ లాంటి పాన్ ఇండియా హిట్ ని ర్ష్మిక కెరీర్ కి అందించాడు. బాలీవుడ్ లో ఇది బంపర్ హిట్. అయితే అంతకుముందే పుష్ప చిత్రంతో ర్ష్మిక బిగ్గెస్ట్ పాన్ ఇండియా హిట్ అందుకుంది. ప్రస్తుతం పాన్ ఇండియా లీగ్లో ర్ష్మిక కూడా చేరిపోయింది. తదుపరి 'పుష్ప 2'తో మరో పాన్ ఇండియా విజయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. సౌత్ నార్త్ లో అత్యంత అదృష్ట నాయికగా మరోసారి ర్ష్మిక పేరు ట్రెండింగ్ లో ఉంది. 'యానిమల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతుండగా, ఇంతలోనే అల్లు అర్జున్తో తన బ్లాక్బస్టర్ ఫ్రాంచైజీ నుంచి 'పుష్ప 2: ది రూల్' షూటింగ్ కోసం డిసెంబర్ 13 నుంచి ర్ష్మిక సెట్లో జాయినవుతుందని తెలిసింది. పుష్ప 2 తన కెరీర్ లో మరో ఉత్తమమైన చిత్రం కాబోతోందని భావిస్తోంది. యానిమల్ లో తన నటనకు లభిస్తున్న ప్రేమ, ప్రశంసలతో ర్ష్మిక చాలా సంతోషంగా ఉంది. యానిమల్ భారీ విజయాన్ని ఆస్వాధిస్తున్న క్రమంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా 'పుష్ప 2' షూటింగ్ ని ప్రారంభిస్తోంది. ఈ చిత్రంలో ర్ష్మిక శ్రీవల్లిగా కనిపించనుంది. అంతేకాదు.. పుష్ప ఫ్రాంచైజీలో మళ్లీ శ్రీవల్లి పాత్రలో ర్ష్మిక మందన్న నటించడం అభిమానులకు ఉత్సాహం నింపుతుందనడంలో సందేహం లేదు. యానిమల్ చిత్రంలో గీతాంజలిగా లేయర్డ్ పాత్రలో అద్భుత నటనతో అభిమానులను ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# నమో పెద్ద విజయాన్ని సాధించాలి
## దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు

వినోదాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. చిన్న సినిమానా? పెద్ద సినిమానా? అన్న తేడా చూడకుండా.. నవ్వులు పంచే సినిమా అయితే చాలు హిట్ చేస్తామని ప్రేక్షకులు ఎన్నో సార్లు నిరూపించారు. సర్వైవల్ కామెడీ జానర్లో పూర్తి వినోదాత్మక చిత్రంగా నమోను తెరకెక్కిస్తున్నారు. విశ్వంత్ దుద్దంపూడి, అనురూప్ కటారి హీరోలుగా, విస్మయ హీరోయిన్గా శ్రీ నేత్ర క్రియేషన్స్, ఆర్మ్స్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఏ.ప్రశాంత్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకులుగా




పరిచయం కాబోతున్నారు. శనివారం నాడు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈవెంట్కు ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన ఈ మూవీ ఫస్ట్ లుక్కు విడుదల చేసి చిత్రయూనిట్కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆదిత్య నా దగ్గర అసిస్టెంట్గా పని చేశారు. ఎంతో సిన్సియర్గా పని చేస్తాడు. రెండు మూడేళ్లు నా దగ్గర ఎంతో అకింతభావంతో పని చేసాడు. అతను ఇండస్ట్రీలోకి వచ్చి ఎనిమిదేళ్లు అవుతోంది. ఏదో చేయాలని, నేర్చుకోవాలన్న తపన ఉంటే అవకాశాలు వస్తాయి. నమో అనే పేరు వినగానే.. నరేంద్ర మోదీ గారి మీద కథ అనుకున్నా. నగేష్, మోహన్ హీరోల పాత్రల పేర్ల మీద టైటిల్ పెట్టానని తెలిపాడు. ఈ మూవీ పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో విశ్వంత్ దుద్దంపూడి మాట్లాడుతూ.. ఇదొక డిఫరెంట్ చిత్రం. మా డైరెక్టర్ ఆదిత్య డిఫరెంట్ కథను రాసుకున్నారు. ఎంతో వేగంగా సినిమాను పూర్తి చేశారు. ఈ సినిమాకు పూర్తి క్రెడిట్ మా దర్శకుడికే ఇవ్వాలి. ఈ నమోను మున్ముందు సిరీస్లుగా కూడా తీయొచ్చు. త్వరలోనే మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.

# ఒకేఒక్కడిగా ఎదిగిన ఓం ప్రకాష్



ప్రపంచంలోనే ఏ కెమెరామెన్ చేయనటువంటి సాహసోపేతమైన నిర్ణయంతో 21 నిమిషాల ఎపిసోడ్ ను సింగల్ టేక్లో చిత్రీకరించి ప్రతిభ ఉన్న అందర్నీ తన వైపుకు తిరిగి చూసేలా చేసుకుని,అందరి మన్ననల్ని పొందిన కెమెరామెన్ పోతన ఓం ప్రకాష్ కి అరుదైన గౌరవం లభించింది.శనివారం ఢిల్లీలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును ఓ ప్రకాష్ అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి టీవీ సీరియల్స్ రంగంలో డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ చేస్తూ డైలీ సీరియల్లో తీయడంలో తనకంటూ ప్రత్యేక స్థానం కల్పించిన నిర్మాతలను, దర్శకులను గుర్తుచేసుకున్నారు. ఎంతోమంది శిష్యులను టీవీ పరిశ్రమకు అందించానని,నాటి నుండి నేటి వరకూ ఆధునిక కెమెరాలతో పనిచేస్తూ... ప్రేక్షకులకు కనువిందు చేసే అవకాశాలు రావడం నా అదృష్టమని తెలియజేశారు.

ఇలాంటి అవార్డులు మరింత బాధ్యతలను గుర్తుచేస్తాయని ఆయన అన్నారు. నా కెమెరా పనితనాన్ని గుర్తించినందుకు ఈనాడు టెలివిజన్ చైర్మన్ రామోజీరావు,ఈటీవీ సీఈఓ బాపినీడు, మనసంతా నువ్వే డైరెక్టర్ మలినేని రాధాకృష్ణ, ప్రొడ్యూసర్ గూడూరు శ్రీధర్లకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోటో, వీడియోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి, మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలంకుర్తి శేషు పాల్గొన్నారు.

# కలశ మూవీ ట్రైలర్ ను ఆవిష్కరించిన గోపిచంద్ మలినేని

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ లో బిగ్ బాస్ ఫెమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం కలశ. కొండా రాంబాబు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు.ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజ్ అయ్యి సినిమా పై మరింత అంచనాలను పెంచింది. ఈ సినిమా ట్రైలర్ను స్టార్ డైరెక్టర్ మలినేని గోపిచంద్ ఆవిష్కరించి చిత్ర యూనిట్ ను అభినందించారు. ఈ సందర్భంగా దర్శకులు మలినేని గోపిచంద్ మాట్లాడుతూ : కలశ మూవీ ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా థ్రిల్లరా? లేక హర్రరా ? అనేది తెలీకుండా తెలివిగా కట్



చేశారు. కలశ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టి డైరెక్ట్ చేసిన దర్శకుడు రాంబాబు కి నిర్మాత కు నటీనటులకు టెక్నీషియన్స్ కు అల్ ది బెస్ట్ డిశంబర్ 15 న రిలీజ్ అవుతుంది తప్పకుండా చూడండి అని అన్నారు. చిత్ర దర్శకుడు: కొండా రాంబాబు మాట్లాడుతూ: మా కలశ మూవీ ట్రైలర్ ను దర్శకులు మలినేని గోపిచంద్ గారు లాంచ్ చేసి మా టీం ను మెచ్చుకున్నారు. డిశంబర్ 15న రిలీజ్ అవుతుంది .అందరూ తప్పకుండా కలశ సినిమా ను చూడండి. నిర్మాత: శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి మాట్లాడుతూ: స్టార్ డైరెక్టర్ గోపిచంద్ మలినేని గారు మా కలశ ట్రైలర్ ను లాంచ్ చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.